తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

స్టేట్ రౌండప్
STATE ROUNDUP

ప్రజాజ్యోతి తెలంగాణ | శనివారం 16-03-2024 | పేజీల్-12

## బీఆర్ఎస్ ఒక్క సీటు కూడా గెలవదు

### కాంగ్రెస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మల్లు రవి

హైదరాబాద్,మార్చి15: బీఆర్ఎస్ ఒక్క సీటు కూడా గెలవదు,.. అన్ని సీట్లు కాంగ్రెస్ గెలుస్తుందని కాంగ్రెస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మల్లు రవి సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో ప్రజలు తెలంగాణ మోడల్ పాలన కావాలని కోరుకుంటున్నారని తెలిపారు. తెలంగాణ మోడల్ అంటే ఆరు గ్యారంటీల అమలు, రైతు రుణమాఫీ, కులసంఘాలకు కార్పొరేషన్లు, మహిళలకు వడ్డీ లేని రుణాలని తెలిపారు.

మిగతా 2లో..

## ఏ పార్టీలో చేరాల్సిన అవసరంలేదు

### పార్టీమార్పు పుకార్లపై మండలి ఛైర్మన్ గుత్తా



నల్లగొండ,మార్చి15: పార్టీలకు సంబంధం లేని రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉన్నానని ఏ పార్టీ జెండా కప్పుకోవాల్సిన అవసరం తనకు లేదని మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. కొత్తగా ఇప్పుడు ఏ పార్టీ కండువా కప్పుకోవాల్సిన అవసరం నాకు లేదని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్‌లో చేరాలని తన కుమారుడు అమిత్‌కు ఆ పార్టీ నేతల నుంచి ప్రతిపాదన వచ్చిన మాట వాస్తవమేనన్నారు. అయితే ఎలాంటి చర్చలు జరగలేదని స్పష్టం చేశారు. కొందరు నేతలు సహకరించకపోవడంతో బీఆర్ఎస్ నుంచి పోటీ చేయవద్దని అమిత్ నిర్ణయించుకున్నాడని

మిగతా 2లో..

## 20నుంచి ధర్మపురి బ్రహ్మోత్సవాలు

### సిఎం రేవంత్‌ను ఆహ్వానించిన పూజారులు

హైదరాబాద్,మార్చి15: ధర్మపురి శ్రీలక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు జరుగుతన్నాయి. ఏటా ఉత్సవాలను అత్యంత వైభవంగా చేపడతారు. ఈ నెల 20 నుంచి ఏప్రిల్ 1 వరకు జరిగే ధర్మపురి లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. ఇప్పటికే ఏర్పాట్లు చేశారు. ప్రధానంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తరవాత వస్తున్న ఉత్సవాలు కావడంతో స్థానిక నేతలు కూడా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆహ్వానం పలికారు. ఈ మేరకు సిఎంను ఆయన నివాసంలో కలిసి ఆహ్వానించిన ఆలయ అర్చకులు ఆశీర్వచనాలు అందించారు. ఉత్సవాలకు రావాలని కోరారు.

# మల్కాజిగిరిలో ఆకట్టుకున్న ప్రధాని మోడీ రోడ్ షో

### బీజేపీ శ్రేణుల్లో ఫుల్ జోష్ నింపిన రోడ్ షో

### విజయవంతం చేసినందుకు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన కమలనాథులు

### ఈటలకు లక్ష మెజార్టీ ఖాయం: బీజేపీ




మల్కాజిగిరి,మార్చి 15, (ప్రజాజ్యోతి) : శుక్రవారం సాయంత్రం మల్కాజిగిరి లో ప్రధాని నరేంద్రమోడీ తలపెట్టిన రోడ్ షో ఉత్సా హ పూరిత వాతా వరణం లో విజయవంతంగా కొనసాగింది. మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని మీర్జాలగూడ నుంచి సాయిరాం థియేటర్ మీదుగా మల్కాజిగిరి చౌరస్తా వరకు దాదాపు 1.2 కిమీ మేర రోడ్ షో కొనసాగింది. తొలిసారిగా ప్రధాని హోదాలో నరేంద్ర మోడీ మల్కాజిగిరికి రావడంతో పెద్ద ఎత్తున ప్రజలు, బిజేపి శ్రేణులు తరలి వచ్చారు. సుమారు అర గంట సేపు కొనసాగిన రోడ్ షో లో మోదీ కి ఒక వైపు మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్, మరో వైపు కేంద్ర మంత్రి, బిజేపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి జి.కిషన్ రెడ్డి నిలబడి ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు కదిలారు. ఈ రోడ్ షోలు అడుగడుగునా ప్రధానిపై పూల వర్షం కురిపించి ఆయనపై తమకున్న అభిమానాన్ని మల్కా జిగిరి ప్రజలు చాటుకు న్నారు. రోడ్డు కిరువైపులా బారులు తీరిన ప్రజలకు, ప్రధాని మోదీ అభివాదం చేశారు. తొలి సారిగా మల్కాజిగిరికి ప్రధాని రావడంతో

మిగతా 4లో..

## నన్ను గెలిపిస్తే.. నేను వెళ్లి మోడీకీ ఓటేస్తా..!

### 6 గ్యారంటీల అమలు ముగిసింది అమలు చేయకుండా చేతులెత్తేసిన కాంగ్రెస్



హైదరాబాద్,మార్చి15: దయచేసి ఆలోచించాలని, అందరి గురించి మోడీ ఆలోచిస్తున్నారని, మీరు పువ్వు గుర్తుకి ఓటేసి నన్ను గెలిపిస్తే నేను వెళ్లి మోడీకీ ఓటేస్తా అని బీజేపీ ఎంపీ బండి సంజయ్ కుమార్ అన్నారు. ప్రజాహిత యాత్రలో భాగంగా ఇల్లంతకుంట మండలంలో పర్యటించిన బండి సంజయ్ ప్రజలను

మిగతా 2లో..

## బీఆర్ఎస్ ఒక్క సీటు కూడా

# గెలవదు

మొదటిపేజీ తరువాయి..

బీజేపీ నాయకులు చెప్పినట్లుగా గుజరాత్ మోడల్ పాలన కోరుకోట్లేదన్నారు. తెలంగాణలో ప్రజలు 200 ఉచిత యూనిట్ల కరెంట్, 10లక్షల భీమా, ఇందిరమ్మ ఇండ్లు, బుసులలో ఉచిత ప్రయాణం కోరుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలు దేశ వ్యాప్తంగా అమలు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. ఉన్నది లేనట్లు, లేనిది ఉన్నట్లుగా బీజేపీ గోబెల్స్ ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. తెలంగాణ ప్రజలను మెప్పించడం చేతకాక బీజేపీ నాయకులు మీడియాలో మాట్లాడుతున్నారని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ పార్టీ ఎక్కువ సీట్లు గెలుస్తామని పగటి కలలు కంటుందని తెలిపారు. 2019 లో గెలిచిన 4 సీట్లు కూడా ఈసారి గెలవదని కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ ఒక్క సీటు కూడా గెలవదు.. అన్ని సీట్లు కాంగ్రెస్ గెలుస్తుందని తెలిపారు. దేశంలో ఇండియా కూటమి ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అవ్వడం ఖాయమన్నారు.

## ఏ పార్టీలో చేరాల్సిన

# అవసరంలేదు

మొదటిపేజీ తరువాయి..

చెప్పారు. సీఎం రేవంత్ బంధువైనప్పటికి తాను అసెంబ్లీ సమావేశాల్లో మినహా సీఎం రేవంత్ రెడ్డిని ఎక్కడా కలవలేదన్నారు. జమిలి ఎన్నిక విధానంపై ఇప్పుడే ఏమీ చెప్పలేం. కోవింద్ కమిటీ ఇచ్చిన నివేదికను లోతుగా అధ్యయనం చేశాక స్పందిస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నా రంటూ గత కొద్దిరోజులుగా వస్తున్న వార్తలపై గుత్తా సుఖేందర్ రెడ్డి ఫుల్‌స్టాప్ పెట్టారు. సీఎం రేవంత్ రెడ్డిని మీటింగుల్లో మాత్రమే కలిసినట్లు తెలిపారు. అమిత్ రెడ్డి కాంగ్రెస్‌లోకి వెళ్లే విషయం తనకు తెలియదన్నారు. కాంగ్రెస్‌లోకి వెళ్తున్నాడు అనేది ప్రచారం మాత్రమే అని తేల్చిచెప్పారు. బీఆర్ఎస్ పార్టీలో క్షేత్రస్థాయిలో నిర్మాణ లోపం ఉందన్నారు. బీఆర్ఎస్ నుంచి పోటీకి అమిత్ దూరమని గుత్తా సుఖేందర్ రెడ్డి స్పష్టం చేశారు.

## నన్ను గెలిపిస్తే.. నేను వెళ్లి

# మోడీకీ ఓటేస్తా..!

మొదటిపేజీ తరువాయి..

ఉద్దేశించి ప్రసంగించారు. వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామని ఇచ్చిన గడువు ఇయాళ్టితో ముగిసిందని తెలిపారు. కానీ వాటిని అమలు చేయకుండా చేతులెత్తేసిందని అన్నారు. ఎన్నికల హామీల పేరుతో ప్రజలను కాంగ్రెస్ పార్టీ దారుణంగా మోసం చేసింది. ఎందుకు అమలు చేయలేదో తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పి తీరాలి" అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. "వంద రోజుల్లోనే మహిళలకు ప్రతినెలా రూ.2500 లు ఇస్తామని మోసం చేశారు. రైతు భరోసా కింద రైతులకు ఎకరాకు రూ.15వేలు ఇస్తామని ఇయ్యనేలేదు. వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు ఇయ్యలేదు. వృద్దులు, వితంతవులకు చేయూత కింద రూ.4 వేలు ఇస్తామని మోసం చేశారు%ా% మరి మీకెందుకు ఓటేయాలి"అని ప్రశ్నించారు. పెద్ద లింగాపురం చెరువు నిండుతుంది నీళ్ళు ఎటు పోతుందో అర్థం కావట్లే.. పంటలు ఎండిపోతున్నాయి సాగు నీరు గురించి అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తా అన్నారు. పంట మద్దతు ధర మోడీ ప్రభుత్వం వచ్చాకా పెరిగిందని తెలిపారు. యూరియా బ్యాగు అసలు ధర రూ.2500లు. అయితే సబ్సిడీ మీద మీకు 25%శీ% రూపాయలకే మోదీ ప్రభుత్వం అందిస్తోంది.లి రైతులకు సబ్సిడీల ద్వారా నరేంద్ర మోడీ ఎకరానికి 20 వేల రూపాయలు వరకు సహాయం చేస్తున్నారని తెలిపారు. మోడీ ప్రధాని కాకుంటే రైతుల పరిస్థితి అధ్వాన్నంగా మారుతుంది. ఒక్కో రైతు మీద 20 వేల రూపాయలు అదనపు భారం పడుతుంది. రేషన్, వ్యాక్సిన్ ఎవరు ఇచ్చారు అంటే మోదీ అంటారు. ఓటు మాత్రం కాంగ్రెస్ కి వేయడం బాధాకరం అన్నారు.మీ పిల్లల కోసం, ఉద్యోగాల కోసం మేము కొట్లాడినం. కాంగ్రెస్స్ వాళ్లు కొట్లాడకపోయినా మీరు మాత్రం కాంగ్రెస్ కి ఓటు వేయడం న్యాయమా? అని ప్రశ్నించారు. మీరు నన్ను ఎంపిగా గెలిపిస్తే 1600 కి.మీ.లు పాదయాత్ర చేసిన.. నాపై 100 కేసులు ఉన్నాయన్నారు. ఆరు గ్యారంటీలు 100 రోజుల్లో అమలు అనగానే కాంగ్రెస్ పార్టీకి ఓటేశారు. నేటికీ 100 రోజులు పూర్తైంది. మరి హామీలు మాత్రం అమలు కాలేదన్నారు. ఆరు గ్యారంటిల పేరు చెప్పి తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసింది. వంద రోజుల్లో ఎందుకు 6 గ్యారంటీలను అమలు చేయలేకపోయారో ప్రజలకు సమాధానం చెప్పి తీరాల్సిందే%ా% ఎందుకు కొత్త రేషన్ కార్డు ఇయ్యలేదు? కళ్ళు కాయలు కాసేలా ఎదురు చూస్తున్న పెన్షన్ పెంచలే. ఇందిరమ్మ ఇళ్లు రాలే. మహిళలకు 2500 రూపాయలు ఎందుకివ్వలేదు? గ్యాస్ కనెక్షన్ అందరికీ ఇస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్ చెప్పింది. అధికారంలోకి వచ్చాక రేషన్ కార్డు ఉన్నవాళ్లకు మాత్రమే అన్నారు.ఇప్పుడు మహిళల పేరు మీద గ్యాస్ కనెక్షన్ ఉంటేనే ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతోంది. కేంద్ర నిధులు గురించి చెబుతున్నా..తప్పయితే నాపై కేసు పెట్టండి. గ్రామాల అభివృద్ధి కోసం మోడి ప్రభుత్వం మాత్రమే నిధులు ఇస్తుంది. ఈరోజు కూడా సీఐఆర్ఎఫ్ కింద రాష్ట్రానికి రోడ్ల నిర్మాణం కోసం రూ.850 కోట్లు విడుదల చేసింది. గత ప్రభుత్వం సహకరించకపోవడంతో అభివృద్ధి కుంటుపడింది. రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తే నిధులొస్తాయనడానికి సీఆర్ఐఎఫ్ నిధుల విడుదలే నిదర్శనం. గ్రామాల అభివృద్ధి కోసం కేంద్ర నిధుల ఇస్తే ఇక్కడి ప్రభుత్వాలు మళ్లించి ప్రజలకి లబ్ది జరగకుండా అడ్డుకుంటున్నాయి. ఇండ్ల కోసం 3 వేల కోట్లు ఇచ్చామని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతోంది. ఇల్లు లేని వారికి లబ్ది జరగాలంటే 3 లక్షల కోట్లు అవసరమవుతాయి. 3 వేల కోట్లు మాత్రమే రిలీజ్ చేస్తే ఎట్లా? ఇప్పటి వరకు ఒక్కరికి



కూడా ఇండ్ల స్థలం కేటాయించనేలేదు.500 రూపాయలు సిలిండర్ కోసం నిబంధనలు పేరు చెప్పి ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తుంది. కేంద్ర ప్రభుత్వ నిధులు రావాలంటే ఢిల్లీలో మోదీ ప్రభుత్వం రావాలి. కరీంనగర్ లో బీజేపీ అభ్యర్థి గెలిస్తేనే మీకు మేలు జరుగుతుంది. కాళేశ్వరం పేరు చెప్పి కేసీఆర్ లక్ష కోట్లు దొబ్బిండు.గొర్రెల స్కీమ్ పేరిట 500 కోట్ల రూపాయలు దొబ్బారు. కరీంనగర్ లో గడ్డి చెక్కామని 10 లక్షలు రూపాయలు బీఆర్ఎస్ నేతలు దొబ్బారు. రాముడు గుడి కడతారని ఎప్పుడైనా అనుకున్నారా ? రాముడి గుడి నిర్మాణం గురించి మీ తరతరాలు చెప్పుకుంటారు. దయచేసి ఆలోచించండి. అందరి గురించి మోదీ గారు ఆలోచిస్తున్నారు. మీరు పువ్వు గుర్తుకి ఓటేసి నన్ను గెలిపిస్తే నేను వెళ్లి మోడీకి ఓటేస్తా అన్నారు. ప్రధాని మోడీ నిద్రాహారాలు మాని రోజుకు 18 గంటలు పని చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రధాని అభ్యర్థి లేడు.. బీఆర్ఎస్ పార్టీకి ఓటేస్తే మురుగు కాలువలో వేసినట్లే అని కీలక వ్యాఖ్యలు చేశారు.

## పంటలు నష్టపోయిన రైతులకు

# పదివేల పరిహారం

మేయిన్ పేజీ తరువాయి..

కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం ఇస్తామని మోసం చేసిందని ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయుల డీఏలు చెల్లించలేదని తెలిపారు. దివ్యాంగు లకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణమని మోసం చేశారన్నారు. వంద రోజుల కాంగ్రెస్ పాలనలో చేసిందేమి లేదని ఎద్దేవా చేశారు. అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ మోసం చేస్తోందని చెప్పారు. ప్రస్తుతం ఉన్నది వచ్చిన కరవు కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరవు అని విమర్శించారు. కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వచ్చింది.. రాష్ట్రంలో కరువు వచ్చిందని హరీశ్‌రావు విమర్శించారు. కాంగ్రెస్ రాగానే ఆత్మహత్యలు మొదలయ్యాయని అన్నారు. ఇదేనా మీ పాలన అంటూ కాంగ్రెస్‌పై ధ్వజమెత్తారు. హరీశ్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. రైతన్నలు, నేతన్నలు, ఆటో డ్రైవర్ల బలవన్మరణాలకు కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు.



కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 174 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని హరీశ్‌రావు తెలిపారు. కావాలంటే ఆత్మహత్య చేసుకున్న రైతన్నల పేర్లు, ఫోన్ నెంబర్లు, గ్రామాల పేర్లతో కూడిన వివరాలను కూడా అందజేస్తానని మీడియాకు తెలిపారు. కాంగ్రెస్ వచ్చాక ఉపాధి కోల్పోయి 38 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారని.. పనిలేక సిరిసిల్లలో నేతన్నలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంటే మళ్లీ పాత కాంగ్రెస్ పాలన స్టార్ట్ అయ్యిందని చెప్పారు. ఆనాడు ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఇలాగే నేతన్నలు, చేనేత ఆత్మహత్యలు జరిగాయని గుర్తుచేశారు. ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని.. రాష్ట్రంలో కరువు తెచ్చిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌ను నమ్ముకున్నందుకు రైతుల కుటుంబాలు, చేనేత కుటుంబాలు, ఆటో డ్రైవర్ల కుటుంబాలు రోడ్డున పడ్డాయని తెలిపారు. ఇది వంద రోజుల పాలనలో కాంగ్రెస్ సాధించుకున్న అప్రతిష్ట అని విమర్శించారు. ఈ ఆత్మహత్యలకు కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. ఇది కచ్చితంగా కాంగ్రెస్ ఫెయిల్యూర్ అని వ్యాఖ్యానించారు. కేసీఆర్ హయాంలో పచ్చటి పొలాలు.. కాంగ్రెస్ పాలనతో పొలాలకు మంటలు అంటూ విమర్శలు చేశారు. పాలనలోకి రాగానే రైతు రుణమాఫీ చేస్తామని అన్నారని.. కానీ దానిపై అతీగతి లేదని హరీశ్ రావు అన్నారు. రైతు రుణమాఫీపై ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని తెలిపారు. ఆసరా ఫించన్లు పెంచుతామని.. ఉన్న పెన్షన్లు సరిగ్గా ఇవ్వడం లేదని విమర్శించారు. కేసీఆర్ తెలంగాణ పరువు పెంచే ప్రయత్నం చేస్తే.. రేవంత్ రెడ్డి కరువు పెంచడంలో పోటీ పడుతున్నారని ఎద్దేవా చేశారు. దేశమంతా కరువు ఉందని చేతగాని మాటలు చెబుతూ.. రైతుల నోట్లో మట్టిగొడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ హయాంలో పచ్చటి పొలాలు కనిపిస్తే.. పదేండ్ల తర్వాత రైతులు తమ పంట పొలాల్లో మంటలు పెట్టుకునే పరిస్థితులు రాష్ట్రంలో కనిపిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేసీఆర్ వ్యవసాయాన్ని శిఖరాగ్రంలో నిలబెడితే.. రేవంత్ రెడ్డి శిథిలావస్థలోకి నెడుతున్నారని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. కేసీఆర్ హయాంలో తాగునీటికి, సాగునీటికి లోటులేని పరిస్థితులు ఉంటే.. రేవంత్ రెడ్డి పాలనలో కన్నీళ్లకు కొరత లేని పరిస్థితి కనిపిస్తుందని అన్నారు. ఇంటింటికీ నీళ్లు ఇచ్చేందుకు మిషన్ భగీరథ పథకాన్ని కేసీఆర్ తీసుకొస్తే.. రేవంత్ రెడ్డి రాజ్యంలో ఖాళీ బిందెల ప్రదర్శన కనిపిస్తుందని అన్నారు. ఆయన సొంత నియోజకవర్గం కొడంగల్‌లో కూడా ఇవే పరిస్థితులు కనిపిస్తున్నాయని చెప్పారు. ఖమ్మం పట్టణంలో అయితే మూడు రోజులకు ఒకసారి నీళ్లు వస్తున్నాయని తెలిపారు. కేసీఆర్ హయాంలో ప్రతిరోజు ఇంటింటికీ తాగునీరు వచ్చిందని.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వంద రోజుల్లోనే ఇవన్నీ ఏమైపోయాయని ప్రశ్నించారు. పక్కన కర్ణాటక రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉంది కదా.. వాళ్లను అడిగి సాగు నీరు కాకపోయినా కనీసం తాగు నీరు అయినా ఎందుకు తీసుకురాలేకపోతున్నారని నిలదీశారు. ప్రజలకు సేవ చేయడం కంటే ప్రతిపక్షాలను వేధించడమే పనిగా కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టుకుందని భారాస నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఆ పార్టీలో చేరకుంటే అక్రమంగా కేసులు పెడుతున్నారని ఆరోపించారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పటాన్‌చెరు మండలం లక్డారంలో మైనింగ్‌కు అనుమతులు ముగిసినా పనులు చేస్తున్నారంటూ ఎమ్మెల్యే సోదరుడు మధుసూదన్‌రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. దీనిపై హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. 'కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనని గాలికి వదిలేసింది. అక్రమ కేసులు పెట్టి మా ఎమ్మెల్యేలను గుంజుకునే ప్రయత్నం చేస్తోంది. వందల మంది పోలీసులు వెళ్లి వేకువజామున 3 గంటలకు అరెస్ట్ చేయాల్సిన అవసరం ఏమొచ్చింది? ఎఫ్ఐఆర్ కాపీ ఇవ్వకుండా ఎలా అరెస్ట్ చేస్తారు?అధికారం ఎవరికీ శాశ్వతం కాదనే విషయాన్ని పోలీసులు గుర్తు పెట్టుకోవాలి. ఏదో ఒకవిధంగా జైలుకు పంపాలని చూస్తున్నారు. బెదిరించి లొంగదీసుకుని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవాలనుకుంటున్నారు. అధికార పార్టీ నేతలకు అక్కడ క్రషర్లు ఉన్నాయి. వాటికి అనుమతులు లేకపోయినా నడుస్తున్నాయి. భారాస నేతలను టా÷–గ్గ్ం÷ట్ చేస్తున్నారు. మంత్రి ఆదేశాలతో మేం దాడులు చేస్తున్నామని స్వయంగా ఆర్డీవో చెప్పారు. ఈ విషయంలో న్యాయపోరాటం చేస్తాం. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్‌కు శిక్ష వేస్తాం అని హరీశ్‌రావు అన్నారు.

అరెస్టు చేసేటప్పుడు ప్రొసిజర్ ఉంటుందని.. ప్రజాస్వామ్య రహితంగా అరెస్టు చేయటం ఘోరమన్నారు. పదేళ్లలో ఎప్పుడూ బీఆర్ఎస్ పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడలేదన్నారు. బెయిలబుల్ అఫెనెన్స్ ఉన్నా ఏదో విధంగా క్యారెక్టర్ డామేజ్ చేసి లొంగ తీసుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా మంత్రి రాజనర్సింహ ఆదేశాలతోనే అధికారులు ఈ చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. మూడునెలల కాల వ్యవధిలో మూడవ కేసు పెట్టారన్నారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేసి.. ప్రతిపక్షాలపై గోబెల్స్ ప్రచారం చేస్తూ.. బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అన్ని అనుమతులు ఉన్నా వేధించే కార్యక్రమం చేయటం తప్పు అని.. న్యాయస్థానానికి వెళతామని.. న్యాయ–పోరాటం చేస్తామని హరీష్‌రావు వెల్లడించారు.

## ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేయడం హేయమైన చర్య

### భారత జాగృతి యువజన జిల్లా మాజీ అధ్యక్షుడు అరుణ్ రాజ్ శేరికార్

సిర్గాపూర్ మార్చ్ 15(ప్రజాజ్యోతి): సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలో భారత జాగృతి యువజన జిల్లా మాజీ అధ్యక్షుడు అరుణ్ రాజ్ శేరికార్ ఓ ప్రకటనలో మాట్లాడుతూ నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను హైదరాబాదులోని నివాసంలో ఐటీ, ఈడీలు ఉదయం నుండి అక్రమంగా ఇంట్లోకి చొరబడి దాడులు చేసి అరెస్టు చేయడం హేయమైన చర్య అని అరుణ్ రాజ్ శేరికార్



అన్నారు. శుక్రవారం నాడు ఆయన మాట్లాడుతూ ఢిల్లీ లిక్కర్ స్కాం విషయంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సుప్రీంకోర్టులో పిటిషన్ వుండగానే సుప్రీం కోర్టు తుదితీర్పు రాకముందే శుక్రవారం ఎమ్మెల్సీ కవిత ఇంట్లో ఈడీ, ఐటీ దాడులు జరిపి అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. గతంలో సుప్రీంకోర్టు స్వయంగా కవిత పైన ఎలాంటి అరెస్టులు గానీ, ఎంక్వయిరీలు కానీ, దాడులు కానీ జరపకూడదని సుప్రీంకోర్టు చెప్పిన కోర్టు తీర్పుని గౌరవించకుండా బీజేపీ ప్రభుత్వం, కాంగ్రెస్ ప్రభుత్వం కలిసి బీఆర్ఎస్ పార్టీని అణచి వేయాలనే కుట్ర ఉద్దేశంతో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కూతురు ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేసి, రేపు జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తున్నారని ఆయన అన్నారు. వెంటనే ఎమ్మెల్సీ కవిత ను విడుదల చేయకపోతే ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అరుణ్ రాజ్ శేరికార్ పేర్కొన్నారు.

## మైనారిటీల సంక్షేమానికి కృషి చేస్తాం

### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్

మహబూబ్ నగర్ మార్చి 15 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మైనారిటీల సంక్షేమానికి కృషి చేస్తాం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. రంజాన్ మాసం



లో తొలి శుక్రవారం సందర్భాలలో మహబూబ్ నగర్ పట్టణంలో ని సుదర్శన్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఇఫ్తార్ విందులో మహబూబ్ నగర్ ఎంపి అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి తో కలిసి పాల్గొని ఆయన ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి మాట్లాడారు. మైనారిటీ సోదరులు పవిత్రమైన ఈ రంజాన్ మాసాన్ని ఎంతో నిష్ఠతో, భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు అని, మీ అందరికీ ఆ భగవంతుని ఆశీర్వాదము మెండుగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, మహబూబ్ నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షుడు సాయిబాబా, మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, కాంగ్రెస్ నాయకులు ఎన్ పి వెంకటేష్, సురేందర్ రెడ్డి, జమీర్, మౌసమ్ ఖాదర్ ఉర్ఫ్, సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, లక్ష్మణ్ యాదవ్, రహీం, డాక్టర్ సలీం, ఇబ్రహీం ఖాద్రీ, ఐఎన్ టియుసి రాములు, అజ్మత్ అలి, హనీఫ్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.



# మల్కాజిగిరిలో ఆకట్టుకున్న ప్రధాని మోడీ రోడ్ షో

మొదటిపేజీ తరువాయి..

ఆయనకు ఘన స్వాగతం పలికేం దుకు భారీ సంఖ్యలో ప్రజలు స్వచ్ఛందంగా కదలి వచ్చారు. ఈ సందర్భంగా పలువురు విచిత్ర వేషాధారణలు, మోదీ మాస్క్ లు ధరించి వచ్చి ఆహుతులను విపరీతంగా ఆకట్టుకు న్నారు.

ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీకె మహేష్ , మాజీ మున్సిపల్ చైర్మన్ బాలింగం,కార్పొరేటర్లు వి. శ్రవణ్ కుమార్, గున్నాల సునిత శేఖర్ యాదవ్, జిల్లా కో కోశాధికారి జేడి బాలచందర్ గౌడ్, సీని యర్ నేతలు మేకల మోహన్ యాదవ్, మడిపడిగ జగదీశ్ గౌడ్ లు మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ రోడ్ షో కు లక్షలాది మంది ప్రజలు తరలి వచ్చి, విజయవంతం చేసినం దుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మోదీ రాకతో మల్కాజిగిరి బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ లక్ష ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించ దం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. త్వరలో జరగ నున్న లోక్ సభ ఎన్నికల్లో మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా రోడ్ షోలో ఆయన పిలుపునిచ్చారు.

## లక్కీడ్రా ద్వారా విద్యార్థుల ఎంపిక

– హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో 1వ తరగతి ఇంగ్లీష్ మీడియం లో ప్రవేశానికి గిరిజన విద్యార్థుల ఎంపిక కు లక్కీ డ్రా

మహబూబ్ నగర్ మార్చి 15 ( ప్రజా జ్యోతి బ్యూరో ) 2024 –2025 విద్యా సంవత్సరానికి గాను హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో 1వ తరగతి లో ఉచిత విద్యను పొందేందుకు అర్హులైన గిరిజన, విద్యార్థుల నుండి దరఖాస్తులను స్వీకరించి 11 దరఖాస్తుల కు గాను 5 గురిని లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేసి గిరిజన సంక్షేమ శాఖ సంచాలకులు వారికి ప్రతిపాదనలు పంపించారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్ రావు, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి, ఎం. ఛత్రు నాయక్, జిల్లా విద్యా శాఖ అధికారి, ముగ్గురు హెడ్మాస్టర్లు సంబంధిత జిల్లాల నేతృత్వంలో




ఏర్పాటు చేసిన కమిటీ విద్యార్థుల తల్లి దండ్రుల సమక్షం లో లక్కీ డ్రా తీసి కావ్య సుధా, లింగంపల్లి గ్రామము కోయిలకొండ మండలం.వి. కావ్య శ్రీ అంకిల్ల గ్రామం కోయిలకొండ మండలం, కె .శ్రీ లక్ష్మి. సలోని పల్లి గ్రామం, హన్వాడ మండలం, వి.నరేందర్. బోయపల్లి గ్రామం,మహబూబ్ నగర్ మండలం, వి.సాత్విక్. రంగారెడ్డి గూడా గ్రామం, రాజాపూర్ మండలం లకు చెందిన వారిని 5 గురు విద్యార్థినీ, విద్యార్థులను లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేసి ప్రవేశాలకు తుది ఎంపిక కోసం సంచాలకులు గిరిజన సంక్షేమ శాఖ,హైదరాబాద్ కు పంపించినట్లు రెవెన్యూ అదనపు కలెక్టర్ తెలిపారు.

## ప్రజల ప్రేమ, ఆప్యాయతను మరిచిపోలేను

– ఎంపీగా గెలిపిస్తే ప్రజలకు సేవకుడిలా పనిచేస్తా

– సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డి

మహబూబ్ నగర్ మార్చి 15 ( ప్రజా జ్యోతి బ్యూరో ) పాలమూరు న్యాయయాత్రకు ప్రజలు చూపించిన ప్రేమ, ఆప్యాయత, విశ్వాసాన్ని దృష్టిలో పెట్టుకొని కల్వకుర్తి నియోజకవర్గంలోని స్వగ్రామం శేరిఅప్పారెడ్డిపల్లిలో ఉన్న నా ఓటుతోపాటు నా భార్య ఆశ్లేష రెడ్డి ఓటును



మహబూబ్ నగర్ పట్టణానికి బదలాయింపు చేసుకున్నట్లు సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి అన్నారు. కల్వకుర్తి నుంచి మహబూబ్ నగర్ కు ఓటు బదలాయించుకోవడానికి జిల్లా కేంద్రంలో అర్బన్ తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం దరఖాస్తు అందజేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ప్రజల ఆదరణ, నమ్మకాన్ని మరిచిపోలేనని అన్నారు. పార్టీ కార్యకర్తలు నన్ను కంటికి రెప్పలా చూసుకుంటున్నారని, వారి రుణం తీర్చుకుంటానని తెలిపారు. మహబూబ్ నగర్ లోక్ సభ నియోజకవర్గ ప్రజలు నన్ను ఆదరించి ఎంపీగా గెలిపిస్తే పూర్తి సమయాన్ని నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమానికి , ప్రజలకు కేటాయిస్తానని తెలిపారు. ఆయన వెంట టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎన్.వినోద్ కుమార్, జిల్లా మీడియాసెల్ కన్వీనర్ సీజే బెనహర్ తదితరులు ఉన్నారు.

# మర్పల్లిలో మెగా జాబ్ మేళా





**వికారాబాద్ ప్రతినిధి మార్చి 15(ప్రజాజ్యోతి):** చేవెళ్ల బీజేపీ లోక్‌సభ అభ్యర్థి కొండా విశ్వేశ్వర రెడ్డి సహకారంతో జస్టిస్ కొండా మాధవరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల కేంద్రంలోని ఏంసిఏం ఫంక్షన్ హాల్లో శుక్రవారం మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళా కు పెద్ద ఎత్తున నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొన్నారు. ఈ జాబ్ మేళా లో ముఖ్యంగా మూడు కంపెనీలు పాల్గొన్నాయి. స్విగ్గి, ఎక్స్లెన్స్, హంక్ కంపెనీల నుండి ప్రతినిధులు రావడం జరిగింది. వాళ్ళ కంపెనీ వర్క్ గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు రామేశ్వర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకుడు రాజాచంద్ర, జస్టిస్ కొండా మాధవరెడ్డి ఫౌండేషన్ కోఆర్డినేటర్ ఎస్ రాములుతో పాటు కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఇతర స్థానిక నాయకులు పాల్గొన్నారు. వెనుకబడిన ప్రాంతం కాబట్టి ఈ జాబ్ మేళా నిరుద్యోగులకు ఎంతో ఉపయోగపడుతుంది. ఈ జాబ్ మేళా నిర్వహించడం పట్ల నిరుద్యోగ యువతి యువకులు, నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## మైనార్టీ స్టడీ సర్కిల్ను సద్వినియోగం చేసుకోవాలి

### వికారాబాద్ జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిణి సుధారాణి



**వికారాబాద్ ప్రతినిధి, మార్చి 15(ప్రజా జ్యోతి):** మైనారిటీస్ స్టడీ సర్కిల్ ను అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి డి .సుధారాణి కోరారు. తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్, మైనారిటీల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మైనారిటీ అభ్యర్థులకు గ్రూప్-1 సర్వీసెస్ ఎగ్జామినేషన్ కొరకు ఉచిత శిక్షణను అందించనుందని చెప్పారు. ఏదైనా డిగ్రీ పూర్తి చేసుకున్న మైనార్టీ అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు ఆమె తెలిపారు. ఇట్టి ఉచిత శిక్షణ( 45 ) రోజులు కొనసాగుతోందన్నారు. మొదటగా దరఖాస్తు చేసుకున్న 100 మంది అభ్యర్థుల వరకే కోచింగ్ ఇవ్వబడునని తెలిపారు. ఆసక్తి అర్హత కలిగిన అభ్యర్థులు మైనారిటీ (ముస్లిం ,క్రైస్తవులు, సిక్కులు, బౌద్ధులు,జైనులు, పార్సీలు ) అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈనెల 25 లోగా జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కార్యాలయం వికారాబాద్ లో సమర్పించాలన్నారు. సంబంధిత సాఫ్ట్ కాపీలను మె-యిల్ చేసి దరఖాస్తు తో పాటు ఆధార్ కార్డు,ఎస్ ఎస్ సి , ఇంటర్ ఇంటర్,డిగ్రీ మార్కుల మెమో,గ్రూప్-1 సర్వీసెస్ ఎగ్జామినేషన్ కొరకు దరఖాస్తు చేసుకున్న రిజిస్ట్రేషన్ కాఫీ,పాస్పోర్ట్ సైజు ఫోటోలు-2 జతపరిచి, ఇట్టి హార్డ్ కాపీలను మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయములో సమర్పించాలన్నారు .అర్హులైన ఆసక్తి కలిగిన మైనారిటీస్ అభ్యర్థులు ఇట్టి సదవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని ఆమె కోరారు. ఏదైనా సమాచారం కొరకు ఫోన్ నెంబర్ 9912144364, 9440685713 సంప్రదించగలరని ఆమె కోరారు.

## ఈ శ్రం పోర్టల్ ఆశ్రయించి ప్రమాదంలో ఎక్స్గ్రేషియా పొందాలి

### - జిల్లా కార్మిక శాఖ సహాయ కమిషనర్ శ్రీనివాసరావు

**వికారాబాద్ ప్రతినిధి,మార్చి 15(ప్రజాజ్యోతి):** ప్రమాదంలో చనిపోయినా, అంగవైకల్యం పొందిన కార్మికులకు ఎక్స్ గ్రేషియాను పొందాల్సిందిగా జిల్లా సహాయ కార్మిక కమిషనర్ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఎక్స్ గ్రేషియా పొందేందుకు వీలుగా కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ ఈశ్రమ్ పోర్టల్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు ఈ పోర్టులో తమ పేరును నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన కింద 2022 మార్చి 31 వరకు ఈశ్రమ్ పోర్టల్ లో పేరు నమోదు చేసుకుని, ప్రమాదవశాత్తు చనిపోయిన కార్మికుల నామినీలకు రూ. 2 లక్షలు, అంగవైకల్యం పొందిన కార్మికుడికి రూ. లక్ష ఎక్స్ గ్రేషియా అందించనున్నదని తెలిపారు. ఎక్స్ గ్రేషియా కొరకు కలెక్టరేట్ లోని సహాయ కార్మిక కమీషనర్ కు మార్చి 31 లోపు పూర్తి వివరాలతో దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. దరఖాస్తు ఫారం, ఇతర వివరాలకు కార్యాలయ పనివేళలో కలెక్టరేట్ లోని రూమ్ నెం. ఎస్-21,ఎస్-22 నందు సంప్రదించవలసినదిగా ప్రకటనలో పేర్కొన్నారు.



## పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల స్థానాన్ని కైవసం చేసుకుంటాం

### - వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ మెతుకు ఆనంద్



**వికారాబాద్ ప్రతినిధి, మార్చి 15(ప్రజాజ్యోతి):** చేవెళ్ల పార్లమెంట్ స్థానాన్ని కైవసం చేసుకుంటామని జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. శుక్రవారం వికారాబాద్ నియోజకవర్గస్థాయి బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కలిసికట్టుగా పనిచేసి వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్లలో బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, మర్పల్లి మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, కౌన్సిలర్ అనంతరెడ్డి, నాయకులు మేక చంద్రశేఖర్ రెడ్డి, నియోజకవర్గ పరిధిలోని హయా మండల పార్టీ అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వినియోగదారుల హక్కులు కాపాడే బాధ్యత అందరిపై ఉంది

### - జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేశ్వర్





**వికారాబాద్ ప్రతినిధి, మార్చి 15( ప్రజా జ్యోతి):** వినియోగదారుల హక్కులను కాపాడే బాధ్యత అందరిపై ఉందని జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేశ్వర్ అన్నారు. శుక్రవారం జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కార్యాలయంలో అంతర్జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని పౌరసరఫరాల ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిఎస్ఓ రాజేశ్వర్ మాట్లాడుతూ.. ప్రయోజనాలు, హక్కులు, బాధ్యతలపై అవగాహన కల్పించాలన్నారు. 1986లో వినియోగదారుల చట్టం వచ్చిందని, ఈ చట్టాన్ని 2019లో మార్పు చేసి వినియోదారుల హక్కుల పరిరక్షణకు చట్టంగా రూపొందించడం జరిగిందని ఆయన తెలిపారు. వినియోగదారులు రాయితీలు, ఉచిత ప్రకటనలను ఆన్ లైన్ లో చూసి మోసపోవద్దని సూచించారు. కొనుగోలు చేసే వస్తువు తయారీ చిరునామా గడువు తేదీలను చూసుకోవాలని తెలిపారు. రైతులు విత్తనాలు మందులు కొనేటప్పుడు బోగస్ కంపెనీ పట్ల జాగ్రత్త వహించాలని, కొనుగోలు చేసిన వస్తువులకు తప్పకుండా రశీదు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల మేనేజర్ సుగుణ బాయి, లీగల్ మెట్రాలజీ అధికారులు, రైస్ మిల్లర్లు, చౌక ధర దుకాణాల డీలర్లు, వినియోగదారులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ మాసం లోపు రైస్‌ను అందించాలి

### - మిల్లర్లను ఆదేశించిన జిల్లా అదనం కలెక్టర్ లింగ్యా నాయక్





**వికారాబాద్ ప్రతినిధి, మార్చి 15(ప్రజాజ్యోతి):** 2021-22 సంవత్సరానికి సంబంధించిన సీఎంఆర్ రైసును అందించడంలో డిఫాల్ట్ అయిన మిల్లర్లు ఏప్రిల్ మాసం లోపు అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగా నాయక్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని తన ఛాంబర్ లో డిఫాల్ట్ అయిన రైస్ మిల్లర్లతో అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మిల్లర్లను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. 2021-22 సంవత్సరానికి సంబంధించిన సీఎంఆర్ రైసును గడువులోగా పౌరసరఫరాల సంస్థకు అందించని నేపథ్యంలో జిల్లాలో కొందరు రైసుమిల్లర్లను డిఫాల్టర్లుగా ఉండిపోయారన్నారు. ఇలాంటి రైస్ మిల్లర్లు సమయాన్ని విధిస్తూ పెండింగ్ సీఎంఆర్ రైస్ ను ఏప్రిల్ మాసాంతపులోపు పౌరసరఫరాల సంస్థకు వంద శాతం చేరవేసేలా చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేశ్వర్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ సుగుణబాయి, రైస్ మిల్లర్ల జిల్లా అధ్యక్షుడు బాలేష్ గుప్తా, పౌరసరఫరాల డిప్యూటీ తహసీల్దారులు, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

– విద్యాశాఖ అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



తాండూర్ మార్చ్ 15 (ప్రజా జ్యోతి :- ఈ నెల 18 నుంచి జరుగనున్న పదవ తరగతి పరీక్షలను ఇలాంటి ఇబ్బందులు రాకుండా మండల విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సూచించారు. ఎమ్మెల్యే క్యాంపు ( తాండూరు ప్రజా భవన్)కార్యాలయంలో మండల విద్యాధికారులతో పదవ తరగతి పరీక్ష విధివిధానాలపై రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనెల 18 నుండి జరగవలసిన పదవ తరగతి పరీక్ష కేంద్రాలలో విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాసే విధంగా చూడాలని ఆదేశించారు. తరగతి గదుల్లో సరైన వెలుతురు వచ్చేటట్లు ఏర్పాట్లు చేయాలన్నారు. అలాగే పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులకు త్రాగు నీటి సదుపాయం కల్పించాలన్నారు. ప్రతి రోజు విద్యాశాఖ నియమ నిబంధనలు విధిగా పాటించాలని సూచించారు. పరీక్ష కేంద్రాలల్లోకి ఇన్విజి లెటర్లు కానీ ఇతర సిబ్బంది గానీ మొబైల్ ఫోన్స్ తీసుకెళ్లకుండా పూర్తిగా నిషేధించాలని ఆదేశించారు. పరీక్ష జరుగుతున్న సమయంలో సమీపంలోని జిరాక్స్ సెంటర్లు అన్నికూడ మూసివేసి విధంగా చర్యలు చేపట్టాలన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెబుతూ పరీక్షలు ధైర్యంగా రాయాలని ప్రతి విద్యార్థికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇటీ సమావేశంలో తాండూర్ పురపాలక సంఘం చైర్పర్సన్ తాటికొండ స్వప్న, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మురళీకృష్ణ గౌడ్, పెద్దేముల్ జడ్పిటిసి దారాసింగ్ ఇతర అధికారులు ఉన్నారు.

# కరెంట్ షాక్‌తో వ్యక్తి మృతి

– సంఘటనకు సంబంధించి వివరాలు వెల్లడించిన ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్



ధారూర్ మార్చ్ 15 (ప్రజా జ్యోతి) మైలారం పెద్ద వాగులో నుండి మోటార్ వేసి వరి పొలానికి నీళ్లు పెదదామని మోటర్ స్టార్ట్ కాకపోవడంతో వాగులో ఉన్న మోటర్ ను సరి చేస్తుండగా ప్రమాదవశాత్తు మోటార్ కు అర్థు రావడంతో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన ధారూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.సంఘటనకు సంబంధించి ఎస్.ఐ వేణుగోపాల్ గౌడ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.మండల పరిధిలోని నాగారం గ్రామానికి చెందిన మద్దులపల్లి ప్రేమ్ కుమార్ తండ్రి లక్ష్మయ్య వయసు 34సంవత్సరాలు తమ వరి పొలంలో వరి పంటకు నీళ్లు పెదదామని పొలానికి వెళ్లి స్టాటర్ వద్ద చూసి మోటర్ స్టార్ట్ కాకపోవడంతో వాగులో ఉన్న మోటర్ వద్ద సరిచేస్తుండగా స్టార్టర్ లో ఆటోమేటిక్ వేసి ఉండడంతో అర్థు రావడంతో అక్కడే పడిపోవడంతో ప్రక్క పొలానికి చెందిన కుమ్మరి గంగన్న నీళ్లలో నుండి బయటకు తీసి తండ్రి మద్దులపల్లి లక్ష్మయ్య,మద్దులపల్లి గణేష్ కు సమాచారం ఇవ్వడం జరిగిందని తండ్రి లక్ష్మయ్య, కుమారుడు గణేష్ వెళ్లి చూడగా మద్దులపల్లి ప్రేమ్ కుమార్ స్పృహ కోల్పోయి పడి ఉన్న ప్రేమ్ కుమార్ ను చికిత్స నిమిత్తం వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్,ఐ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు.మృతుని తండ్రి మద్దులపల్లి లక్ష్మయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన బుయ్యాని శ్రీనివాస్ రెడ్డి



బషీరాబాద్ మార్చి 15 ప్రజా జ్యోతి బషీరాబాద్ మండల్ క్యాద్గిర గ్రామానికి చెందిన బోయిని పెద్ద మొగులప్ప మరణించిన విషయం తెలుసుకున్న ఆర్బిఎల్ సీఈవో బుయ్యాని శ్రీనివాసరెడ్డి వారి సిబ్బందితో 5000 రూపాయలు మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

– ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన వడ్ల నందు ఫౌండేషన్ చైర్మన్



ధారూర్ మార్చి 15 (ప్రజా జ్యోతి) పొలం వద్ద కరెంట్ షాక్ కు గురై మృతి చెందిన ప్రేమ్ కుమార్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని వడ్ల నందు ఫౌండేషన్ చైర్మన్ వడ్ల నందు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సంఘటన విషయం తెలుసుకున్న వడ్ల నందు వికారాబాద్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి వారిని పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రేమ్ కుమార్ మరణించడం చాలా బాధాకరమైన విషయమని మృతుడికి భార్య చిన్నపిల్లలు ఉన్నారని వారిని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని అన్నారు.ఆయన వెంబడి కొండ పుర్ కలాన్ మాజీ సర్పంచ్ పరమేష్ ఉన్నారు.

## శ్రీ భ్రమరాంబ సైతం మల్లికార్జున స్వామి జాతర మహా ఉత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా స్పీకర్ గడ్డం ప్రసాద్





మోమిన్ పెట్ .మార్చి15 (ప్రజా జ్యోతి) మోమిన్ పెట్ మండల్ దుర్గం చెరువు గ్రామంలో శ్రీ భ్రమరాంబ సహితం మల్లికార్జున స్వామి జాతర కార్యక్రమంలో కార్యక్రమంలో పాల్గొన్న గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు అన్నదన్న కార్యక్రమం పెట్టడం జరిగింది చిన్న గొర్ల ఆంజనేయులు. చిన్న గొల్ల శ్రీ చరణ్ అన్నదానం చేయడం జరిగింది మోమిన్ పేట్ మండల్ ప్రెసిడెంట్ శంకర్ యాదవ్. సీనియర్ నాయకుడు నరువతం రెడ్డి. వికారాబాద్ టౌన్ ప్రెసిడెంట్ అర్థసుధాకర్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ చిగుళ్ళపల్లి మంజుల రమేష్. గిరి సింగ్. దేవాలయం చైర్మన్ రమేష్ పటేల్. దుర్గం చెరువు కాంగ్రెస్ సీనియర్ నాయకులు గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ కొండకర్ల మల్లయ్య. మాజీ సర్పంచ్ వేమారెడ్డి. బీసీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్. ఎస్ఎస్ఎల్ అధ్యక్షుడు ఎల్ కృష్ణ. పి ఆనందం పిఎసిఎస్ డైరెక్టర్ మాజీ డైరెక్టర్ . ఎంపీటీసీ కుశల్ కుమార్. గ్రామపెద్దలచిన్నల్లుకార్యక్రమంలో కులమత బేధాలు లేకుండా ఐక్యత కలిగి జాతర ఎంతో సంతోషంగా జరుపుకుంటున్నారు.



# తాండూరు గనుల శాఖ ఏడి బదిలీ

– నూతన ఏడిగా సత్యనారాయణ

తాండూరు మార్చ్ 15 ప్రజా జ్యోతి :- వికారాబాద్ జిల్లా తాండూరు గనులు భూగర్భ జలవనరుల శాఖ అధికారి సామెల్ జాకోబ్ ను బదిలీ చేస్తు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం నల్గొండ జిల్లాకు బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో నిజామాబాద్ జిల్లాలో పనిచేసిన గనుల శాఖ ఏడి సత్యనారాయణ వికారాబాద్ జిల్లా తాండూరుకు నూతన గనుల శాఖ ఏడిగా నియమితులు అయినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.



(i) DEPUTY DIRECTOR MINES & GEOLOGY (STATE CADRE)

| Sl. NO. | Name of the ADMG | Present Place of Posting | Now Posted at |
|---|---|---|---|
| 1 | M.Venkateswarulu | Hyderabad | Warangal |
| 2 | K.Narasima Reddy | Waiting for posting | Hyderabad |
| 3 | P.Madhusudan Reddy | Warangal | Nizamabad |

(ii) ASSISTANT DIRECTOR MINES & GEOLOGY (STATE CADRE)

| Sl. NO. | Name of the ADMG | Present Place of Posting | Now Posted at |
|---|---|---|---|
| 1 | B.Jaya Raju | Medak | Jayashankar-Bhupalapaly |
| 2 | R. Praveen | Mahabubnagar (on deputation to Ranga Reddy (12.07.2018) | Medak |
| 3 | G. Raghunandan Reddy | Mahabubabad ( directed to report at Nalgonda on Health ground 14.08.2023) | Suryapet |
| 4 | B. Ravinder | Warangal Rural | Nagarkurnool |
| 5 | Vijay Kumar Rathod | Jagityal | Nizamabad |
| 6 | R. Sainath | Peddapalli | Khammam |
| 7 | G. Sanjay Kumar | Khammam | Mahaboobnagar |
| 8 | B. Satyanarayana | Nizamabad | Vikarabad |
| 9 | B. Govinda Raju | Head office | Wanaparthy |
| 10 | K. Jaisingh | BadradriKothagudem | Jagityal |
| 11 | M. Narsi Reddy | Hanumakonda | Ranga Reddy |
| 12 | N. Rama Chary | On deputation to Karimnagar (26.8.2023) | Karimnagar |
| 13 | A. VenkataRamana | Yadadri-Bhuvanagiri | Mahabubabad |
| 14 | T. Samuel Jacob | Vikarabad | Nalgonda |
| 15 | A. Ravi Shanker | Adilabad | Warangal Rural |
| 16 | K. Raghav Reddy | Siddipet | Yadadri- Bhuvangiri |
| 17 | P. Srinivas | Wanaparthy | Peddapalli |
| 18 | V.V.Sambashiva Rao | Nagarkurnool | Hanumakonda |
| 19 | Swamy Krishnaji Rao | Suryapet (on deputation to Head office ( July, 2018) | Head Office |

# జినుగుర్తిలో జోరుగా కల్తీకల్లు వ్యాపారం

– పట్టించుకోని ఎక్సైజ్ శాఖ అధికారులు

తాండూర్ మార్చ్ 15 ప్రజాజ్యోతి :- తాండూరు మండలం జినుర్తి గ్రామంలో కల్తీ కళ్ళు విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. కర్ణాటక సరిహద్దు ప్రాంతం కావడంతో కల్లులో కలిపే కొన్ని మత్తు పదార్థాలు కలిపి కల్తీ చేస్తున్నట్లు పలుగురు గ్రామస్తులు చెబుతున్నారు. ప్రభుత్వ నిషేధిత మత్తుపదార్థాలను కలిపిన ఏమాత్రం అటువైపు తొంగి చూడలేకపోతున్నారని ఎక్సైజ్ శాఖ అధికారులపై విమర్శలు వెలువెత్తుతున్నాయి. డబ్బు సంపాదించేందుకు ఎలాంటి కల్తీ చేయడానికైన వెనుకాడ లేక పోతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. కల్తీ చేసి కళ్ళు విక్రయాలు చెరువుతూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్నారని పోతున్నారు.

## నవాబుపేట్ మండల కేంద్రంలో మన్యశ్రీ కాన్సిరాం 90 జయంతి వేడుకలు



**నవాబుపేట్ మార్చి 15 ప్రజాజ్యోతి** నవాబుపేట్ మండల కేంద్రంలో శుక్రవారం సాయంత్రం బహుజన్ "సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మన్యశ్రీ కాన్సీరాం 90వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల అధ్యక్షులు కాలే శేఖర్ మాట్లాడుతూ బహుజన సిద్ధాంతకర్త, మహాత్మ పూలే అంబేద్కర్ వారసుడు, రాజకీయ పండితుడు మాన్యశ్రీ కాశిరాం గారు బహుజన సమాజానికి చేసిన సేవలను స్మరించుకోవడం జరిగింది మహనీయుల నుండి స్ఫూర్తిని పొంది తన కుటుంబాన్ని సైతం లెక్కచేయకుండా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల ప్రజల అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారు. సమాజంలో అగ్రవర్ణ ఆధిపత్యాల రాజకీయాల నుండి బడుగు వర్గాల ప్రజల్ని చైతన్యం చేయడానికి రాజకీయ రంగ ప్రవేశం చేసి సైకిల్ పై ప్రయాణం చేస్తూ గడపగడపను సందర్శిస్తూ ఎంతోమంది యువతను, ఉద్యోగస్తులను, నిరుద్యోగులను ఏకతాటిపై తీసుకొచ్చి రాజకీయ చైతన్యం చేశారు. కులాలకు మతాలకు అతీతంగా అనేక సంఘాలను సంఘటితం చేసి రాజకీయాల్లో ఒక కొత్త ఒరవడిని తీసుకొచ్చిన గొప్ప నాయకుడు, ఈ స్వార్థం లేకుండా సమాజ శ్రేయస్సు తన ఊపిరిగా భావించిన గొప్పసంఘసంస్కర్త మాన్యశ్రీ కాన్షిరాం గారు ఆయన జీవితం నేటి యువతకు ఎంతో ఆదర్శం. కాన్సిరాం గారి రాజకీయ శిష్యురాలు కుమారి బెహన్జి మాయావతి గారి రాజకీయ ప్రస్థానం మనకు ఎంతో ఆదర్శం. తెలంగాణ బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ గారి నాయకత్వంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం అవుతూ ఓటు హక్కు ద్వారా రాబోయే రోజుల్లో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ గారిని వచ్చే పార్లమెంట్ ఎలక్షన్స్ లో గెలిపించుకొని బహుజన వాదాన్ని, బహుజన సమాజాన్ని నిర్మించడంలో ప్రతి ఒక్క పౌరుడి బాధ్యత.. దొరల పాలన దోపిడి పాలనకు చరమగీతం పాడాలంటే బహుజన్ సమాజ్ పార్టీని బలోపేతం చేసుకొని డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ గారిని గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కాలే శేఖర్ ఉపాధ్యక్షులు బేగరి సుదర్శన్ , సెక్రటరీ వినోద్ చౌహాన్,పులమామిడి సెక్టార్ ప్రెసిడెంట్ లక్ష్మీ గల్ల మహేష్ కుమార్ ఎల్లకొండ సెక్టార్ ప్రెసిడెంట్ ఈర్లపల్లి ప్రశాంత్, చించల్పేట్ సెక్టార్ ప్రెసిడెంట్ మాల శేఖర్ , సీనియర్ నాయకులు కేశవపల్లి రాములు గారు, సురేష్ గారు, హెచ్ డేనియల్,చించల్పేట్ బి ఎస్ పి నాయకులు పి నవీన్, పి రవీందర్, ఆర్కతల కె సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే శంకరన్న పుట్టినరోజు సందర్భంగా

### కొడిచెర్లలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసిన నాయకులు

**కొత్తూరు మార్చి 15 (ప్రజా జ్యోతి)** కొత్తూరు మండలంలోని కొడిచెర్ల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఎమ్మెల్యే శంకరన్న పుట్టినరోజు సందర్భంగా సొంత ఖర్చులతో కొడిచెర్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు పుస్తకాలు విద్యార్థిని,విద్యార్థులకు పంపిణీ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..నేటి సమాజంలో విద్యార్థిని విద్యార్థులకు విద్య ఎంతో కీలకమని నేటి విద్యార్థులు రేపటి పౌరులని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో కోడిచెర్ల గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## షాద్నగర్ ఎమ్మెల్యే శంకర్ జన్మదిన వేడుకలు..!

– శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి

**నందిగామ, మార్చి 15 (ప్రజాజ్యోతి):** షాద్నగర్ ఎమ్మెల్యే శంకర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి. శుక్రవారం ఎమ్మెల్యే శంకర్ ను తన స్వగృహంలో కలుసుకొని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, సీనియర్ నాయకులు శ్రీనివాస్, తిరుపతిరెడ్డి, శ్రీధర్ గౌడ్, ముబారక్ భాయ్ లు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



## శాంటా మారియా విద్యార్థుల దాతృత్వం

**శేరిలింగంపల్లి,మార్చి15(ప్రజాజ్యోతి):** 'విద్యతో జ్ఞానాన్ని పొందవచ్చు. విద్యతో ఉపాధిని పొందవచ్చు.విద్యతో నడవడికను నేర్చుకోవచ్చు. విద్యతో దాతృత్వాన్ని అలవర్చుకోవచ్చు'అని శాంటా మారియా విద్యార్థులు నిరూపించారు. సమాజంలో అత్యంత దయనీయ స్థితిలో ఉన్న వాళ్లకు సహకరించేందుకు శాంటా మారియా విద్యార్థులు ముందుకు వచ్చారు.అందులో భాగంగా ఐ ఎస్ పీ (స్ట్రీట్ చైల్డ్ యునైటెడ్ (ఐ ఎస్ పీ %శ% ఎస్ సీ యూ), 'హీల్ ఏ చైల్డ్' అనే రెండు విజయవంతమైన నిధుల సమీకరణకు విద్యార్థులు నేతృత్వం వహించారు. ఒక్కొక్కటి లక్షకు పైగా విరాళాలు సేకరించాయి.ఇది ఒకటోది.. ఐ ఎస్ పీ %శ% ఎస్ సీ యూ 'స్ట్రీట్ చైల్డ్ యునైటెడ్' సహకారంతో విరాళాలు సేకరించింది. వీధుల్లో నివసించే పిల్లలకు ఉజ్వల భవిష్యత్తును అందించడానికి సిద్ధమైంది. ఈ కార్యక్రమం ద్వారా బలహీన పిల్లల జీవితాలను మార్చడంలో భాగంగా ఎస్ సీ యూకి మద్దతు, వనరులను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమం ద్వారా బలహీన పిల్లల జీవితాలను మార్చడంలో భాగంగా ఎస్ సీ యూకి మద్దతు, వనరులను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది.ఈ సందర్భంగా శాంటా మారియా ప్రిన్సిపాల్ రుచిరా ఘోష్ మాట్లాడుతూ ఈ దాతృత్వ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషాన్ని ఇస్తుందన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బంది సేవా స్ఫూర్తికి కృతజ్ఞతలు తెలిపారు.

## చేవెళ్ల డిగ్రీ కళాశాలలో పరిసర్ చలో అభియాన్" కార్యక్రమం

– విద్యార్థులు చదువుకునే సమయాన్ని కళాశాలలోనే గడపాలి

– పరిసర్ చలో అభియాన్ కార్యక్రమంలో కన్వీనర్ కళ్లెం సూర్య ప్రకాష్






**చేవెళ్ల మార్చి 15(ప్రజా జ్యోతి):** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్(ఏబీవీపీ ) చేవెళ్ల శాఖ ఆధ్వర్యంలో చేవెళ్ల లోని శ్రీ చైతన్య వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏబీవీపీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు "పరిసర్ చలో అభియాన్" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా శంషాబాద్ విభాగ్ కన్వీనర్ కళ్ళెం సూర్య ప్రకాష్ పాల్గొని వారు మాట్లాడుతూ... విద్యార్థులు చదువుకునే సమయాన్ని కళాశాల తరగతి గదిలోనే గడపాలని తద్వారానే విషయ పరిజ్ఞానాన్ని సంపాదించవచ్చు అన్నారు. క్రమం తప్పకుండ కళాశాలకు హాజరుకావాలని, ద్వారా కళాశాలలో బహుళ నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. కళాశాలకి ప్రతి రోజులు రావడం వలన సమాజంలో జరిగే విషయాలు అదేవిదంగా విద్యార్థులకు అధ్యాపకులకి మంచి స్నేహ బంధంతో పాటు భవిష్యత్తు కార్యాచరణలో ఎలా ముందుకు వెళ్ళాలి ఉద్యోగాలకు ఎలా సన్నద్ధం కావాలో వాటిపై విద్యార్థులతో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపల్ శేఖర్, శ్రీశైలం , మల్లేష్ అనురాధ,నగర కార్యదర్శి మహిపాల్ సంయుక్త కార్యదర్శి ప్రవీణ్, ధీరజ్, విజయ్ , ప్రణయ్, నితీష్, కిశోర్ ,విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హౌసింగ్ సోసైటీల పేరుతో జర్నలిస్టులు మోసపోవొద్దు

– ప్రభుత్వ నిబంధనల మేరకే ఇళ్ల స్థలాల కేటాయింపులు ఉంటాయి

– జర్నలిస్టులు ఎవరూ కూడా ఇలాంటి హౌసింగ్ సోసైటీలకు డబ్బులు చెల్లించవద్దు

– వెల్లడించిన టీయూడబ్ల్యుజే – హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల అధ్యక్షులు



**కూకట్పల్లి, మార్చి 15 (ప్రజా జ్యోతి) :** హౌసింగ్ సోసైటీలో సభ్యత్వం తీసుకోకపోతే ఇళ్ల స్థలాలు రావంటూ జరుగుతున్న ప్రచారాన్ని జర్నలిస్టులు నమ్మి మోసపోవద్దని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం(టియూడబ్ల్యుజె) హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల అధ్యక్షులు శిగ శంకర్, కొంపల్లి శ్రీకాంత్రెడ్డి, గడ్డమీది బాలరాజులు కోరారు. శుక్రవారం బషీర్బాగ్ ప్రెస్క్లబ్లో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రేటర్ పరిధిలోని వివిధ నియోజకవర్గాలు, మండలాలలో పరిధిలోని విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టులను గందరగోళానికి గురిచేస్తూ కొందరు హౌసింగ్ సోసైటీ పేరుతో డబ్బులు వసూళ్లు చేస్తున్నట్లుగా తమ దృష్టికి వచ్చిందన్నారు. హౌసింగ్ సోసైటీలో సభ్యులుగా నమోదు చేసుకుంటేనే ఇళ్ళ స్థలాలు వస్తాయని జరుగుతున్న ప్రచారం అవాస్తమన్నారు. ఎవరూ కూడా ఇలాంటి హౌసింగ్ సోసైటీలకు డబ్బులు చెల్లించవద్దని వారు కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే జర్నలిస్టుల ఇళ్ల స్థలాల విషయంలో స్పష్టమైన వైఖరిని వెల్లడించనున్నదన్నారు. ఈ మేరకు మీడియా అకాడమీ ఆధ్వర్యంలో అన్ని వర్గాల జర్నలిస్టులతో చర్చలు జరిపి అర్హులైన జర్నలిస్టులందరికి తగిన న్యాయం చేస్తుందన్న నమ్మకం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. హౌసింగ్ సోసైటీల్లో ఉంటేనే ఇళ్ల స్థలాలు వస్తాయనడంలో వాస్తవం లేదన్నారు. ప్రభుత్వ నియమనిబంధనల మేరకే జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు కేటాయిస్తారు తప్ప హౌసింగ్ సోసైటీలో సభ్యులైనంత మాత్రాన అర్హులు కాదన్న విషయాన్ని విజ్ఞులైన విలేకరులు గుర్తించాలన్నారు. గతంలో కూడా ఇలాంటి సోసైటీల పేరుతో డబ్బులు వసూళ్లు చేసి పత్తాలేకుండా పోయిన వారు కూడా ఉన్నారన్న విషయాన్ని వారు గుర్తు చేశారు. ఇప్పుడు కూడా గ్రేటర్ పరిధిలో హౌసింగ్ సోసైటీ పేరిట గత ఏడాది సభ్యత్వ నమోదు చేసి తాజాగా మరో మారు అదే విధమైన గందరగోళానికి తెరలేపారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి జర్నలిస్టు వద్ద నుంచి దరఖాస్తుకు రూ.50, సభ్యత్వ నమోదుకు వెయ్యి రూపాయాల చొప్పున వసూళ్లకు పాల్పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. జర్నలిస్టులు ఎవరు కూడా తొందరపడవద్దని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం నియమనిబంధనలను వెల్లడించిన వెంటనే తమ సంఘం ఆధ్వర్యంలోనే జర్నలిస్టులతో చర్చించి అందరికి న్యాయం జరిగేలా చూస్తామని వారు తెలిపారు. అప్పటి వరకు ఎవరు కూడ నూతనంగా వస్తున్న వారికి డబ్బులు చెల్లించి సభ్యత్వాలను తీసుకోవద్దని శంకర్, శ్రీకాంత్రెడ్డి, బాలరాజులు కోరారు.

## బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

– ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్‌పల్లి, మార్చి 15 (ప్రజా జ్యోతి) :** మల్కాజ్గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రాగిడి లక్ష్మారెడ్డి ఎమ్మెల్యే కృష్ణారావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న ఎంపీ అభ్యర్థి లక్ష్మారెడ్డికి అభినందనలు తెలియజేస్తూ, తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని అత్యధిక మెజారిటీ అందించడానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి కూకట్ పల్లి నియోజకవర్గం ప్రజలు ఎప్పటికీ మరిచిపోరని కచ్చితంగా బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థిని గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

## వేసవికాలం రాకముందే అగ్నిగుండంలా మండుతున్న ఎండలు

– బాటసారుల దాహార్తిని తీర్చేందుకు వెంటనే చలివేంద్రాలను ఏర్పాటు చేయాలి

– డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రాన్ని అందించిన గొల్ల జాన్



**కూకట్‌పల్లి, మార్చి 15 (ప్రజా జ్యోతి) :** మండుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకొని చలి వెంద్రాలు ఏర్పాటు చేయాలని కుత్బుల్లాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కు శుక్రవారం ఎన్ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్ వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా గొల్ల జాన్ మాట్లాడుతూ వేసవి ప్రారంభం కాకముందే అగ్నిగుండం లా మండుతున్న ఎండల కారణంగా ఒకవైపు విద్యార్థులు, మరొకవైపు ప్రయాణికులు ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని బస్టాండు లలో కూడళ్ళలో జనం ఎక్కువగా తిరిగే చోట మంచి నీటి చలివెంద్రాలను జి హెచ్ ఎం సి తరుపున ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ వేసవి కాలంలో బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.

## సర్వైకల్ క్యాన్సర్ మహిళలకి ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది

– గర్భాశయ కాన్సర్ పై విద్యార్థులకు అవగాహనా సదస్సు నిర్వహించిన మెడికల్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ దీప్తి



**కూకట్ పల్లి, మార్చి 15 (ప్రజా జ్యోతి) :** సర్వైకల్ క్యాన్సర్ మహిళలకి ఎక్కువగా వచ్చే ఈ క్యాన్సర్ ఎంతో మంది ప్రాణాలతో చెలగాటం ఆడుతోంది అని కావున ప్రతి ఒక్క మహిళా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మెడికల్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ దీప్తి అన్నారు. కుత్బుల్లాపూర్ నిజాంపేట్ పరిధిలోని జెడ్.పి.టి.సి పాఠశాలలో విద్యార్థులకు గర్భాశయ కాన్సర్ పై అవగాహనా సదస్సును శ్రీ మీనాక్షి గ్లోబల్ హాస్పిటల్ అద్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డైరెక్టర్ డాక్టర్ ఎల్ వీ శివ రెడ్డి, మెడికల్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ దీప్తి, జనరల్ ఫీజిషన్ డాక్టర్ అఖిలేష్, గైనకాజలిస్ట్ డాక్టర్ శివంక లు ముఖ్యఅథిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ దీప్తి మాట్లాడుతూ సర్వైకల్ క్యాన్సర్ అనేది మహిళలకి ఎక్కువగా వచ్చే ఈ క్యాన్సర్ ఎంతో మంది ప్రాణాలతో చెలగాటం ఆడుతోంది. దీంతో కచ్చితంగా ముందు నుంచే ఇది ఎందుకు వస్తుంది, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని అన్నారు. అంతే కాకుండా యుక్త వయస్సులో కలవడం వల్ల అనేక సమస్యలు తలెత్తుతాయని, అలాంటి ఆలోచనలను దూరం పెట్టి ఈ వయసులో చదువు పై ద్రుష్టి సారించాలని అన్నారు. అనంతరం డాక్టర్ శివంక మాట్లాడుతూ సర్వైకల్ క్యాన్సర్ అనేది గర్భాశయంలోని కణాలకి వచ్చే ఒక రకమైన క్యాన్సర్, లైంగికంగా సంక్రమించే ఇన్ఫెక్షన్ హ్యూమన్ పాపిల్లోమావైరస్ కి సంబంధించిన వివిధ జాతులు సర్వైకల్ క్యాన్సర్‌కు కారణమవుతాయని, హ్యూమన్ పాపిల్లోమావైరస్ కి గురైనప్పుడు శరీర ఇమ్యూనిటీ కారణంగా సాధారణంగా వైరస్ హాని చేయకుండా అడ్డుకుంటుందని వివరించారు. కొందరిలో వైరస్ సంవత్సరాలు జీవించి ఉంటుంది. కొన్ని సర్వైకల్ కణాలు క్యాన్సర్ కణాలుగా మారతాయని, స్క్రీనింగ్ టెస్ట్, హెచ్.పి.వి ఇన్ఫెక్షన్ నుండి రక్షించే వ్యాక్సిన్‌ని తీసుకోవడం ద్వారా గర్భాశయ క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చు అని ప్రతి మహిళా ఈ కాన్సర్ పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ అవగాహన సదస్సులో హాస్పిటల్ సిబ్బంది, పాఠశాల అధ్యాపకులు, పాఠశాల విద్యార్థులు సుమారు 1000 మంది పాల్గొన్నారు.

## ప్రజలు మెచ్చిన నాయకుడు ఎమ్మెల్యే శంకరయ్య

– బోకే పూలమాల శాలువాతో సన్మానించిన మాజీ జెడ్పీటీసీ మామిడి శ్యాంసుందర్ రెడ్డి

**కొత్తూరు మార్చి 15 (ప్రజా జ్యోతి)** ప్రజలు మెచ్చిన నాయకుడు యువతకు మార్గదర్శి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరయ్య జన్మదిన వేడుకలను షాద్ నగర్ లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం మాజీ జెడ్పీటీసీ మామిడి శ్యాంసుందర్ రెడ్డి బోకే పూలమాల శాలువాతో జిల్లా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరయ్య ను సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ మామిడి శ్యాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ.. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సేవ చేస్తూ ప్రజల అభిమానాన్ని సంపాదిస్తున్నారని మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి అన్నారు.నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సేవ చేస్తూ ప్రజల అభిమానాన్ని సంపాదిస్తున్నారని మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి అన్నారు.

## విద్యార్థులు స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలి

– డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కాంచన లత

– ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎస్బిఐ సహకారంతో వివిధ నైపుణ్య కోర్సుల గురించి అవగాహన సదస్సు






**చేవెళ్ల మార్చి 15(ప్రజా జ్యోతి):** విద్యార్థులు స్వయం ఉపాధి రంగాలలో రాణించాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కాంచనలత అన్నారు. శుక్రవారం చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారితో కలిసి గ్రామీణ ఉపాధి శిక్షణ సంస్థ ద్వారా వివిధ నైపుణ్య కోర్సుల గురించి ప్రిన్సిపాల్ కాంచనలత అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ జ్యోతి ఈడీపీ సెల్ వైష్ణవి సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ గ్రామీణ ఉపాధి శిక్షణ సంస్థ ద్వారా 18 నైపుణ్యాల సమ్మర్ క్యాంప్ 30 రోజులు నిర్వహించి విద్యార్థుల స్వయం ఉపాధి చేపట్టే విధంగా వాళ్ళ కాళ్ళ మీద వాళ్ళు నిలబడడానికి ఈ ఉచిత కోర్సులు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. దీనిలో భాగంగా మగ్గం వర్క్, సెల్ సర్వీసింగ్ రిపేరింగ్, టైలరింగ్, బ్యూటీ పార్లర్, సి సి టీవీ కార్ డ్రైవింగ్ జూట్ బ్యాగ్ ఎలా తయారీ కొవ్వొత్తుల తయారీ పుట్టగొడుగుల పెంపకం, ఇలాంటి కోర్సులు 18 నైపుణ్యాలను 30 రోజులలో ఉచిత శిక్షణ ఉచిత భోజనం వసతి కల్పిస్తామన్నారు. ప్రిన్సిపాల్ కాంచన లత మాట్లాడుతూ.. ఈ కోర్సులలో విద్యార్థులు సమ్మర్ క్యాంపు లో చేరి అన్ని నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలన్నారు. డాక్టర్ జ్యోతి వైష్ణవి మాట్లాడుతూ.. గ్రామీణ యువత అయిన ప్రతి విద్యార్థి గ్రామీణ యువత ఉపాధి సాధనను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## పార్టీకి కైలాష్ పతి గౌడ్ సేవలు అభినందనీయం

– తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, ప్రోటోకాల్ చైర్మన్ హార్కర వేణుగోపాల్ రావు



**ఇబ్రహీంపట్నం, మార్చి 15 (ప్రజాజ్యోతి):** మున్సిపల్ పరిధిలోని శేరిగూడలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ప్రోటోకాల్ చైర్మన్ హర్కర వేణుగోపాలరావు ఓ ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్ల కైలాష్ పతి గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ప్రోటోకాల్ చైర్మన్ శ్రీ హర్కరా వేణుగోపాలరావు మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎంతో బలంగా ఉందని దాన్ని మరింత పటిష్టం చేయాల్సిన బాధ్యత యువ నాయకుల పైనే ఉందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలందరికీ న్యాయం జరుగుతుందని, అనునిత్యం ప్రజా సమస్యలపైనే దృష్టిసరించి విశ్రాంతి లేకుండా తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి శ్రమిస్తున్నారని తెలిపారు. సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తాళ్ల కైలాష్ పతి గౌడ్ ను అభినందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, భవిష్యత్తులో మరిన్ని జన్మదిన వేడుకలు వైభవపేతంగా చేసుకోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీకి తాళ్ల కైలాష్ పత్తి గౌడ్ ఎంతో సేవ చేశారని ఆయనను కొనియాడారు. రాజకీయంగా, ఆర్థికంగా ఎదిగి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో టీపీసీసీ జాయింట్ సెక్రటరీ నీరుడు సాయిరాజ్ కాంగ్రెస్ నాయకులు మాదాసు మహేందర్, ముదిగొండ శ్రీధర్, బినామోని సురేష్, మాదాసు విజయందర్, సీత రమేష్, మెడిబాయి ప్రవీణ్ పలువురు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం




**యాచారం, మార్చి 15 (ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండులో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఎండలు తీవ్రమవుతున్న వేళ ప్రయాణికుల దప్పికను తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయగా చలివేంద్రాన్ని దిల్సుక్ నగర్ డిపోకు చెందిన కండక్టర్ ఎండి రషీద్, పంచాయతీ కార్యదర్శి తిరుపతయ్య ప్రారంభించారు. బస్టాండ్ లో నిత్యం ఎంతోమంది ప్రయాణికుల రద్దీతో ఉంటుందని ఈ నేపథ్యంలో వేసవి దృష్ట్యా వచ్చిపోయే ప్రయాణికుల సౌకర్యార్థం తాగునీటి వసతి కల్పించినట్లు పేర్కొన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో కండక్టర్ ధార యాదయ్య, ప్రయాణికులు తదితరులు ఉన్నారు.

చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

# ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం

– బ్యాంకింగ్ వ్యవస్థ ఆర్థిక పరమైన మోసాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలి

– ప్రిన్సిపల్ కాంచన లత



**చేవెళ్ల మార్చి 15(ప్రజా జ్యోతి):** చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా స్థానిక స్థానిక హెచ్డీఎఫ్సీ మొయినాబాద్ హెచ్డీఎఫ్సీ బ్యాంకు వారి సహకారంతో వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా వర్క్ షాప్ ను నిర్వహించారు. ఈ వర్క్ షాప్ లో ఫెయిర్ అండ్ రెస్పాన్సిబుల్ ఏఐ ఫర్ కన్స్యూమర్ అనే అంశంపై అనిల్ సీనియర్ బ్యాంక్ మేనేజర్ రాఘవేందర్ విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బ్యాంకింగ్ వ్యవస్థ మరియు ఆర్థికపరమైన మోసాల పట్ల ఏ విధంగా అప్రమత్తంగా ఉండాలో తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపల్ కాంచన లత వైస్ ప్రిన్సిపల్ అనురాధ మాట్లాడుతూ.. వినియోగదారులు తమ హక్కులను ఏ విధంగా ఉపయోగించుకోవాలి విద్యార్థులకు తెలియజేశారు. వ్యాపారస్తులు మోసపూరిత చర్యల నుంచి రక్షణ పొందే హక్కుల గురించి అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ వస్తువులను కొనేటప్పుడు బిల్లు తప్పకుండా తీసుకోవాలన్నారు. కళాశాలలో కన్స్యూమర్ ఫోరం సమన్వయకర్త వైష్ణవి మాట్లాడుతూ.. బ్యాంకింగ్ రంగంలో ఏ ఐ పాత్ర గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రుప్నా రవీంద్రన్, జ్యోతి షేక్ మహబూబ్, రాగిణి, రవీందర్, స్వర్ణలత, సతీష్ శకుంతల, వెంకటమ్మ, వెంకటేశ్వర్లు వీరేశం తదితరులు పాల్గొన్నారు.

# పలు శుభకార్యాలలో పాల్గొన్న సిఎల్ శ్రీనివాస్ యాదవ్







**(ప్రజా జ్యోతి మార్చ్15/ తలకొండపల్లి)** కల్వకుర్తి నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ పలుశుభ కార్యక్రమాలలో పాల్గొనడం జరిగింది. తలకొండపల్లి మండలం జూలపల్లి గ్రామ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దోసాడ అశోక్ చిన్నారుల నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. దేవుని పడకల్ గ్రామ టి.ఆర్.ఎస్ పార్టీ నాయకుడు రావిచెడు స్వామి గౌడ్ బంధువుల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో నాయకులు గౌతరెడ్డి విజయ్ కుమార్ రెడ్డి స్వామి గౌడ్,శ్రీధర్,గోవర్ధన్, నాగయ్య ,కృష్ణ, మణికంఠ,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ వీడ్కోలు

– పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి




**(ప్రజా జ్యోతి మార్చ్15/ తలకొండపల్లి )** తలకొండపల్లి మండల కేంద్రంలోని అక్షర స్కూల్,లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు తరగతి గదుల్లోనే నిర్మాణం అవుతుందనీ,ప్రస్తుత పోటీ ప్రపంచానికి తగ్గట్టు మన స్కిల్స్ ని మార్చుకోవాలని,అప్పుడే మనం ప్రపంచాన్ని జయించవచ్చని అన్నారు. విద్యార్థులు గొప్ప లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీకాంత్ రెడ్డి,ఉపాధ్యాయులు సరిత, నసీం, దీప్తి, స్వాతి, ధరణి,రాధిక, భవానీ, విమల, దివ్య, సమ్రిన్, అశ్విని, సురేష్,




సందీప్, మమత ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులు సద్వినియోగం చేసుకోవాలి

– డీఆర్డీఓ శ్రీలత

– నల్లవెల్లిలో నర్సరీ, ఉపాధి హామీ పనుల సందర్శన





**యాచారం, మార్చి 15 (ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని నల్లవెల్లిలో శుక్రవారం నర్సరీలో మొక్కల పెంపకాన్ని, ఉపాధి హామీ కూలీలు నిర్వహిస్తున్న పనులను డీఆర్డీఓ శ్రీలత అధికారులతో కలిసి సందర్శించారు. డీఆర్డీఓ మాట్లాడుతూ గ్రామాల్లో ఉపాధి కూలీలు ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎండల తీవ్రత దృష్ట్యా ఉదయం వేళ మాత్రమే పనులు నిర్వహించి ఇంటికి చేరుకోవాలన్నారు. కూలీలంతా బ్యాంకు ఖాతాకు ఆధార్ కార్డును అనుసంధానం చేయాలని రెండుసార్లు ఫోటోలు తీయడంతోనే కూలీల ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని సూచించారు. పని ప్రదేశంలో కూలీలకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యల్ని ఎప్పటికప్పుడు గుర్తించాలన్నారు. గ్రామాల్లోని నర్సరీల్లో ఎంచుకున్న లక్ష్యానికి అనుగుణంగా మొక్కల పెంపకాన్ని విరివిగా చేపట్టాలని వేసవి కాలంలో మొక్కలు ఎండిపోకుండా మొక్కల పెంపకం పట్ల ఎప్పటికప్పుడు జాగ్రత్తలు వహించాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు. అడిషనల్ డీఆర్డీఓ, సుభాషిని, ఏపీడీ సక్రియ, ఎంపీడీవో నరేందర్ రెడ్డి, ఏపీఓ లింగయ్య, టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు సందర్శించిన వారిలో ఉన్నారు.

## ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో

# బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ జన్మదిన వేడుకలు



**ఆమనగల్ ప్రతినిధి మార్చి 15 ప్రజా జ్యోతి** కడ్తాల్ మండల కేంద్రంలోని యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కల్వకుర్తి నియోజకవర్గ అమనగల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కేకు కట్ చేసి స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా హాస్పిటల్లోనే ఉన్న రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. కడ్తాల్ మండల కేంద్రంలో పలు సేవాకార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ గారు ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. భవిష్యత్తులో తెలంగాణ రాజకీయాలలో మరింత ఎత్తుకు ఎదిగి ఉన్నతమైన పదవులను స్వీకరించాలని ఆకాంక్షించారు. ఈ యొక్క కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు జాంగిర్ బాబా, మాజీ సర్పంచ్ యాదయ్య, ముద్వెన్ గ్రామ అధ్యక్షుడు మధు, క్యామ రాజేష్, భానుకిరణ్, ఎర్రోళ్ల శ్రీకాంత్, శేఖర్ గౌడ్, మహేష్, తిరుపతి రెడ్డి, గంజి చంద్రశేఖర్ ప్రవీణ్ గౌడ్, బాలకృష్ణ, పవన్ కళ్యాణ్, దర్శన్, నరేష్, నరేష్, శ్రీను శ్రీశైలం, లక్ష్మణ్, సేవ్యా రవి, మోహన్, కిషోర్, కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి దేవాలయ

# అభివృద్ధికి బాణావత్ చందు చారిటబుల్ ట్రస్టు ఆర్థిక సాయం



**(ప్రజా జ్యోతి మార్చ్15/ తలకొండపల్లి):** తలకొండపల్లి మండల పరిధి మెదక్ పల్లి గ్రామానికి చెందిన గ్రామ యువకులు బాణావత్ చందు చారిటబుల్ ట్రస్టు చైర్మన్ డాక్టర్ భీంలాలను మెదక్ పల్లి యువనాయకులు శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధికి సహాయం కోరగా, డాక్టర్ భీంలాల్ ఎంబడే స్పందించి శ్రీ ఆంజనేయ స్వామి గుడి అభివృద్ధికై 10,000 వేల రూపాయలు విరాళం అందజేశారు మెదక్ పల్లి గ్రామ యువ నాయకులు సంతోషం వ్యక్తం పడుతూ బానావత్ చందు చారిటబుల్ ట్రస్టు చైర్మన్ డా. భీమ్ లాల్ కు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో గడ్డ మీది తండా మాజీ ఉప సర్పంచ్ శేశ్య నాయక్ వారితో పాటు గ్రామస్తులు తదితరులు ఉన్నారు

# ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసిన రాగిడి లక్ష్మారెడ్డి



**మల్కాజిగిరి, మార్చి 15, (ప్రజాజ్యోతి):** మల్కాజిగిరి లోక్ సభ నియోజక వర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి శుక్రవారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని,తన క్యాంపు కార్యా లయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బీ ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

సీత నాయక్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన

ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్

# ఉప్పల వెంకటేష్ స్థానిక తలకొండపల్లి జడ్పిటిసి



**ఆమనగల్ ప్రతినిధి మార్చ్ 15 ప్రజాజ్యోతి** మాడుగుల మండలం నర్సంపల్లి గ్రామపంచాయతీ జాలువంపు తాండకు చెందిన నేనావత్ సీత నాయక్ గారు మూడు రోజుల క్రితం అనారోగ్యం కారణంగా చనిపోవడం జరిగింది, ఈ విషయం నర్సంపల్లి మాజీ సర్పంచ్ హనుమాన్ రాథోడ్ గారి ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్టు అధినేత ఉప్పల వెంకటేష్ జడ్పిటిసి తలకొండపల్లి గారు వారి యొక్క ట్రస్టు అయినా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 3000 రూపాయలు ఆర్థిక సాహయం అందించడం జరిగింది, అదేవిధంగా వారి యొక్క కుటుంబానికి ఆ భగవంతుడు మనోధైర్యం అందించాలని కోరుతూ ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు, సీత నాయక్ గారి ఆత్మకు శాంతి చేకూరాలని తెలియజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో నర్సంపల్లి మాజీ సర్పంచ్ శ్రీ హనుమాన్ రాథోడ్ గారు నేనావత్ దసరు నాయక్ గారు నేనావత్ దేశ నాయక్ గారు రాములు నాయక్ గారు కష్ణ నాయక్ గారు ఆమ్గోతు సీత నాయక్ గారు రమావత్ లాలూ నాయక్ గారు నేనావత్ బోధ్య నాయక్ గారు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కవితక్క అక్రమ అరెస్ట్ గర్హనీయం: ఆదినారా యణ ముదిరాజ్



**మౌలాలి, మార్చి 15, (ప్రజాజ్యోతి):** ఎమ్మెల్సీ, భారత జాగృతి అధ్య క్షురాలు కల్వకుంట్ల కవిత అక్రమ అరెస్ట్ గర్హనీయ మని బీఆర్ఎస్ మల్కా జిగిరి సర్కిల్ ఉపాధ్య క్షుడు రెడ్డి ఆదినారాయ ణ ముదిరాజ్ అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ సర్కార్ దర్యాప్తు సంస్థల ను తన గుప్పిట్లో పెట్టు కుని ప్రతిపక్షపార్టీల పైన ఉసిగొల్పి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుం దన్నారు. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న ఈ తరుణంలో కవితక్కను అరెస్ట్ చేయడం శోచనీయ మన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీని బల హీన పరచడానికి బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు పన్నిన రాజకీయ కుట్ర అని తెలిపారు. కవిత అరెస్ట్ అన్యాయమన్నారు. కవిత పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఉప సంహరించుకోవాలని, లేని పక్షంలో బీఆర్ ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

# కష్టించి పని చేస్తేనే ఉన్నత స్థితికి ఎదుగుతారు: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మల్కాజిగిరి, మార్చి 15, (ప్రజాజ్యోతి):** ఏ రంగంలో నైనా కష్టించి పని చేస్తూ ఉంటేనే జీవితంలో ఉన్న త స్థితికి చేరుకోగలరని మల్కాజిగిరిఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నేరేడ్ మెట్ డివిజన్ పరిధిలోని జెజె నగర్ మహాబోధి ఫంక్షన్ హాల్ లో ఉమ్మడి రంగా రెడ్డి జిల్లా స్థాయి నైబర్ వుడ్ యూత్ పార్లమెంట్ కార్యక్రమం జరిగింది. కేంద్ర ప్రభుత్వ క్రీడా, యువజన మంత్రిత్వ శాఖలోని నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ వారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ... క్రమశిక్షణ, అంకిత భావం ఉంటేనే తాము ఎంచుకు న్న లక్ష్యాన్ని స్థానానికి చేరుకోగలరని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన తన వ్యక్తిగతంగా జీవితం లో ఎదిగి తన గమ్యస్థానా న్ని ఎలా చేరుకున్నారో యువతి యువకులకు ఆయన తెలిపారు. ఈ కార్యక్ర మంలో నేరేడ్ మెట్ డివిజన్ కార్పొరేటర్ కొత్త పల్లి మీనా ఉపేందర్ రెడ్డి, యువతి, యువకులు, విద్యార్థులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

# ఆయా పాఠశాలలో నూతన కమిటీలు



**చిన్నకోడూర్,మార్చి 15 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలో ఎంపీడీవో అధ్యక్షతన ఆదర్శ పాఠశాలల్లో నూతన కమిటీలు పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలోని గ్రామ సమైక్య సంఘంలో గల వివో అధ్యక్షురాలు పాఠశాలలకు సంబంధించి గ్రామ సంఘం అధ్యక్షురాలు చైర్పర్సన్ గా ఉంటారన్నారు, వీరితోపాటు పాఠశాలలో గల స్కూలు హెడ్మాస్టర్ కమిటీ కన్వీనర్ గా, గ్రామంలోని ప్రాథమిక మౌలిక సదుపాయాలు కమిటీల కోసం పాఠశాల అన్ని వసతుల కోసం పూర్తిస్థాయి బాధ్యతలు పాఠశాల చైర్మన్ వాయించడంజరుగుతుందన్నారు .పనులను చేయించవలసిందిగా ఉంటుందన్నారు. ప్రతి క్లాస్ నుండి ముగ్గురు విద్యార్థుల చొప్పున గ్రామ సంఘం అధ్యక్షురాలు స్కూలు ఎటు మాస్టర్ ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లల తల్లితండ్రులతో పాటు కమిటీ వేయాలనిఅన్నారు. ఈకార్యక్రమంలో ఏం పి ఓ సోమిరెడ్డి, ఈ డబ్ల్యూ ఐడీసీఈఓ బ్రహ్మం, డిపిఎం కరుణాకర్, ఏపిఎం మహిపాల్, సీసీలు ,వివిధ గ్రామాల వివోఏలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేని కలిసిన యువనాయకుడు బండారు రమేష్ గౌడ్

**తొగుట మార్చ్ 15( ప్రజా జ్యోతి ) తొగుట** మండలం వెంకట్రావ్ పేట గ్రామానికి చెందిన యువ నాయకుడు బండారు రమేష్ గౌడ్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ని తెలంగాణ భవన్ లో కలిశారు. రానున్న ఎంపి ఎన్నికలలో యువత క్రియాశీలకంగా పని చేయాలని ఎమ్మెల్యే తెలిపారు..



# 'మహమ్మద్ షా ఖాద్రి దర్గా' ను సందర్శించిన నందికంటి శ్రీధర్

– దర్గాలో చాదర్ సమర్పించిన బీఆర్ ఎస్ నాయకులు



**మౌలాలి, మార్చి 15, (ప్రజాజ్యోతి): ఆంధ్రప్రదేశ్** రాష్ట్రం కర్నూల్ జిల్లా నందికోట్కూర్ లో ప్రసిద్ధి గాంచిన' మహమ్మద్ షా ఖాద్రి దర్గా' ను శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ మాజీ కార్పొరేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నందికంటి శ్రీధర్ దర్శించుకున్నారు. బీఆర్ ఎస్ మల్కాజిగిరి నియోజకవర్గానికి చెందిన నాయకులతో కలిసి దర్గా ను సందర్శించిన ఆయన ప్రత్యేక ప్రార్ధనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దర్గా లో ఆయన 'చాదర్' సమర్పించారు. అనంత రం నందికంటి శ్రీధర్ మాట్లాడుతూ...నందికోట్కూర్ లోని ' మహమ్మద్ షా ఖాద్రి దర్గా' ను దర్శించి మొక్కుకుంటే కోరుకున్న కోరికలు నెరవేరతాయని ఇక్కడికి వచ్చే భక్తుల అపార నమ్మ కమన్నారు. ఈ దర్గాను దర్శించుకోవడం తన కెం తో సంతృప్తి నిచ్చిందన్నా రు.బాబాదయతో తెలుగు



రాష్ట్రాల ప్రజలందరూ సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పా రు. దర్గా ను సందర్శించిన వారిలో పాన్ పాషా, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులుడోలి రమేష్, సూర్యప్రకాష్, వాసగోని శ్రీనివాస్ గౌడ్, వంశీ ముదిరాజ్, నాగ రాజుగౌడ్, మధుముదిరా జ్, రాకేష్ యాదవ్ తదిత రులు పాల్గొన్నారు.

# విద్యార్థి విద్యార్థులు ఉల్లాసంగా ఉత్సాహంగా చదవాలి



**చిన్నకోడూర్,మార్చి 15(ప్రజా జ్యోతి)** చేర్లఅంకిరెడ్డి పల్లె గ్రామంలో మానసిక ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయండి అనుకున్న లక్ష్యాన్ని సాధించండి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో. సందర్భంగా పూర్వ విద్యార్థి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు అజ్జు యాదవ్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల సమస్యలు ఏమైనా ఉంటే,వెంటనే స్పందించి సమస్యలు పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు.ప్రతి విద్యార్థి క్రమశిక్షణ కలిగి ఉండి ఉపాధ్యాయుడు చెప్పే ప్రతి అంశాన్ని అర్థం .చేసుకొని మంచిమార్కులుసంపాదించాలని, పదవ తరగతి విద్యార్థులందరూ విద్యను బట్టివిధానం, కష్టంతోకాకుండా, ఇష్టంతో చదివి మంచి మార్కులు 10వతరగతిలో సాధించాలని అన్నారు, విద్యార్థులు క్రమశిక్షణతో, పట్టుదలతో చదివి మంచి ఫలితాలు సాధించాలి. కష్టంతో కాదుఇష్టంతో చదివి మీతల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలనీ అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు సరైన సూచనలు ఇచ్చిచదువులో రాణించేలా చూడాలనీ కోరారు. చర్లఅంకిరెడ్డిపల్లి 100 శాతం ఫలితాలు సాదించి జిల్లాలోనే అగ్రస్థానంలో నిలవాలని నాతాపత్రయం అన్నారు. ఆ తర్వాత పాఠశాల విద్యార్థులు వేసవి కాలంలో మంచి నీళ్ళ కోసం ఇబ్బంది పడకూడదని రెండురంజన్.లుఅందజేశారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు. హాల్ టికెట్స్ అందజేశారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సమ్మయ్య, ఉపాధ్యాయులు, యస్ ఎం సీ ఛైర్మన్ పొన్నాల యాదయ్య,మాజీ వార్డు సభ్యులు గొల్లపల్లిలతా, విద్యార్థులు, పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

– అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మవద్దు
– తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి ఇష్టపడి చదువుకోవాలి
– హుస్నాబాద్ ఎస్ఐ తోట మహేష్




**హుస్నాబాద్, మార్చి 15 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ పట్టణంలోని సెంట్ జోసెఫ్ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు శుక్రవారం మహిళల రక్షణకు ఉన్న చట్టాలు, షీటీమ్ నిర్వహించే విధులు, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్, సైబర్ నేరాలపై హుస్నాబాద్ ఎస్ఐ మహేష్, హుస్నాబాద్ షీ టీమ్ బృందం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మహేష్ మాట్లాడుతూ అందరు కలిసిమెలిసి ఉండాలని ఒకరికొకరు చదువులో సహాయం చేసుకుంటూ ఒక లక్ష్యం, గోల్ ఏర్పాటు చేసుకుని దాని కనుగుణంగా కష్టపడి చదువుకోవాలని అన్నారు. ఎవరు కూడా బాల్య వివాహాలు చేసుకొని భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని బాల్య వివాహాలు, మానవ అక్రమా రవాణా గురించి సమాచారం ఉంటె మాకు తెలియజేయాలని సూచించారు. సెల్ ఫోన్స్ అవసరం మేరకు ఉపయోగించాలని, ఎవరు కూడా సైబర్ నేరాలకు గురికావద్దు అని, తెలియని వ్యక్తులు నుండీ వచ్చే మెసేజ్ లకు రెస్పాండ్ కావద్దని, బ్యాంక్ అధికారులము అంటు ఎవరైన ఫోన్ చేసి అకౌంట్ వివరాలూ అడిగితే చెప్పవద్దు విద్యార్థులను ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ చేసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మహిళలు యువతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా షీటీమ్ నెంబర్ 8712667434 కాల్ చేయాలని సూచించారు. మహిళల రక్షణకు ఎల్లప్పుడు షీటీమ్ అండగా ఉంటుందని తెలిపారు. అపరిచిత వ్యక్తులను నమ్మవద్దని ఈ వయసులో ప్రేమ పెళ్లి అంటూ చెప్పే వారి మాటలు నమ్మవద్దని సూచించారు. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తెరిగి చదువుకోవాలని మనిషి జీవితాన్ని మార్చేది చదువు ఒక్కటేనని చదువు ఉంటే ఎక్కడైనా బతుకుచ్చని తెలిపారు. ఇష్టపడి చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ విజయ్ రెడ్డి, అధ్యాపకులు హుస్నాబాద్ షీటీమ్ బృందం సదయ్య, హెడ్ కానిస్టేబుల్, మహిళా కానిస్టేబుళ్లు స్వప్న, ప్రశాంతి, కానిస్టేబుళ్లు కృష్ణ, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



**హుస్నాబాద్, మార్చి 15 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ నుండి రామవరం వరకు సిఆర్ఐఎఫ్ నిధులు 25 కోట్ల అంతకపేట నుండి కొత్తకొండ వరకు 25 కోట్లతో రోడ్డు విస్తరణకు నిధుల మంజూరు చేసిన ప్రధాని నరేంద్ర మోడీ, ఎంపీ బండి సంజయ్ చిత్రపటాలకు శుక్రవారం పట్టణంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో పట్టణ బిజెపి అధ్యక్షులు, కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. హుస్నాబాద్ అభివృద్ధికై నిధులు మంజూరు చేయడంతో ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మండల అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్, అక్కన్నపెట అధ్యక్షులు రామంచ మహేందర్ రెడ్డి మహిళా మోర్చా స్టేట్ అధికార ప్రతినిధి తోట స్వరూప, హుస్నాబాద్ నియోజకవర్గ కో కన్వీనర్ జనగామ వేణుగోపాలరావు, మండల ప్రధాన కార్యదర్శి భూక్య సంపత్ నాయక్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ణ కంటి నరేష్ మాజీ అక్కన్నపేట అధ్యక్షులు గొల్లపల్లి వీరాచారి, పట్టణ కార్యదర్శి తోట సమ్మయ్య, సిద్దిపేట జిల్లా బిజెపి యువమోర్చా అధికార ప్రతినిధి భూశంకరాచారి, పట్టణ బీజేవైఎం అధ్యక్షులు భీమేశ్వర్ బిజెపి నాయకులు కోమటి సత్యనారాయణ, కిసాన్ మోర్చా అధ్యక్షులు , వేల్పుల నాగార్జున, అక్కన్నపేట ఎస్సీ మోర్చా అనిల్ నాయక్ , బూత్ అధ్యక్షులు నారోజు నరేష్, ఎర్రోజు సాయి, ప్రశాంత్, లక్ష్మణ్, బిజెపి నాయకులు అనంత స్వామి , శేఖర్, చందు, లింగారెడ్డి, రాంబాబు పాల్గొన్నారు.

# సంగారెడ్డి కలెక్టరేట్‌లో ఎస్పి ఆధ్వర్యంలో జరిగిన శాంతి సమావేశం

– శాంతి సమావేశంలో పాల్గొన్న నారాయణ్ ఖేడ్ నాయకులు






**నారాయణ్ ఖేడ్ మార్చ్ 15(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో సమావేశ హాల్ లో జిల్లా ఎస్పి రూపేష్ ఆధ్వర్యంలో జరిగిన శాంతి సమావేశంలో పాల్గొన్న నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమీషన్ జిల్లా అధ్యక్షులు రహీమ్, నారాయణ్ ఖేడ్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వహీద్ తహెర్ అలీ, నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమీషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.పండరి, అంబేద్కర్ పూలే సేవా సమితి నారాయణ్ ఖేడ్ డివిజన్ ప్రెసిడెంట్ ఎస్.నర్సింలు, మైనార్టీ నాయకులు శాదుల్ చిస్తి, మైనొద్దిన్, తదితరులు పాల్గొన్నారు.

# వసతులు కల్పించాకే నూతన కళాశాల ప్రారంభం చేయాలి

– ఎబివిపి స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ వివేక్ వర్ధన్



**హుస్నాబాద్, మార్చి 15 (ప్రజా జ్యోతి):** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ హుస్నాబాద్ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని నూతన డిగ్రీ కళాశాల భవనంలో అన్ని సౌకర్యాలు కల్పించిన తర్వాతే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ వివేక్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుల ఆదిత్య మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను తక్షణమే నూతన ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనానికి తరలించాలని తరలించిన తర్వాత అన్ని సదుపాయాలు అవే వస్తాయని చులకనగా మాట్లాడడం సరికాదన్నారు. మరొక పది రోజుల్లో డిగ్రీ పరీక్షలు ఉన్నవేళ విద్యార్థులను ఇబ్బంది పెట్టి పరీక్షలు, అడ్మిషన్ల వేళ సౌకర్యాలు లేని నూతన భవనంలోకి డిగ్రీ కళాశాలను తరలించి ప్రభుత్వ డిగ్రీ కళాశాలను నిర్వీర్యం చేసి ప్రైవేట్ కళాశాలకు కొమ్ముకాసేందుకు కుట్ర జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు గడుస్తున్న కనీసం రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి లేకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలో ఐదవ గారెంటీ అయిన యువ వికాసం అనే పథకం నేటికీ పట్టించుకోకపోవడం చేస్తుంటేనే ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి విద్యా వ్యవస్థ పైన ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థం అవుతుందని అన్నారు. వెంటనే నూతన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలని సౌకర్యాలు కల్పించిన అనంతరం నూతన భవనాన్ని ప్రారంభించాలని డిమాండ్ చేశారు. లేనియెడల రానున్న రోజుల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ ను హుస్నాబాద్ ప్రాంతంలో అడుగడుగునా అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నగర కార్యదర్శి రాకేష్, నగర ఉపాధ్యక్షులు రాజేష్, చరణ్, డిగ్రీ కళాశాల కార్యదర్శి రాహుల్, అంజిరెడ్డి, శ్వేత, సౌజన్య విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓటు మార్చుకున్నంత మాత్రాన ఓటర్లు నమ్ముతారా..?

**మహబూబ్ నగర్ మార్చి 15 ( ప్రజా జ్యోతి బ్యూరో )** స్థానికేతరులు అని ముద్ర ఉండటంతో అదే అంశాన్ని ప్రతిపక్షాలు సైతం పదే పదే నొక్కి చెబుతుండటం తో కొంత మంది తమ ఓటు హక్కును బదలాయించుకోడం ఎన్నికల స్టంట్, కంటితుడుపు చర్యగా అభివర్ణిస్తున్నారు పాలమూరు పార్లమెంటు ఓటర్లు. ఎన్నికల వేళ.. ఎన్నికల బరిలో ఉన్న, ఉండే అభ్యర్థులు స్థానికంగా ఉంటూ పార్లమెంటు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాలను పాలుపంచుకుంటూ ఉండే సేవకుడినే ప్రజానాయకుడిగా గుర్తిస్తారు.. కానీ పండుగలకు పంబ్బాలకు చుట్టం చూపుగా వచ్చి పోయే నాయకులను ఏమాత్రం విశ్వసించరు అని కొందరు సెటైర్లు వేస్తున్నారు.

# హుస్నాబాద్ మున్సిపల్ కమీషనర్‌ను కలిసిన బీజేపీ నాయకులు

**హుస్నాబాద్, మార్చి 15 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ మున్సిపల్ కమీషనర్ మల్లికార్జున్ ను శుక్రవారం స్థానిక బీజేపీ పట్టణ మాజీ అధ్యక్షుడు, సీనీయర్ నాయకులు బత్తుల శంకర్ బాబు బీజేపీ నాయకుల తోకలసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ పట్టణంలోని పలు ప్రధాన సమస్యలను కమీషనర్ కు తెలిపారు. అనంతరం కమిషనర్ కు పుష్ప గుచ్చం అందించి శాలువాతో సన్మానించారు. వీరితో పాటు అక్కన్నపేట మండల మాజీ అధ్యక్షుడు గోళ్లపల్లి వీరాచారి, హుస్నాబాద్ పట్టణ ఉపాధ్యక్షులు గాదాసు రాంప్రసాద్, బీజేపీ నాయకులు ఉన్నారు.




# ఎస్సీ స్టడీ సర్కిల్ అధ్వర్యంలో ఉచిత డిఎస్‌సి కోచింగ్ కోసం దరఖాస్తుల ఆహ్వానం

**మహబూబ్ నగర్ మార్చి 15 ( ప్రజా జ్యోతి బ్యూరో )** జిల్లా ఎస్.సి. స్టడీ సర్కిల్ ఆద్వర్యం లో మహబూబ్ నగర్, నారాయణపేట జిల్లాలకు చెందిన ఎస్.సి. అభ్యర్థులకు రెసిడేన్షియల్ పద్ధతి లో రెండు నెలల డి.ఎస్.సి. ఉచిత కోచింగ్ ప్రోగ్రాం కు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి వి. పాండు,ఎస్.సి స్టడీ సర్కిల్ డైరెక్టర్ కాడం శ్రీనివాస్ లు సంయుక్తంగా ఒక ప్రకటన లో తెలిపారు. ఈ కోచింగ్ ప్రోగ్రాం కు దరఖాస్తు చేసుకొనే అభ్యర్థులు డి.ఎస్.సి 2024 (టీచర్స్ రిక్రూట్ మెంట్) పరీక్షకు దరఖాస్తు చేసుకుని ఉండవలెనని తెలిపారు. డైట్, బీఈడీ లేదా రెండింటి నందు ఉత్తీర్ణత సాధించాలని, టెట్ ( టీచర్స్ ఎలిజిబిలిటి టెస్ట్) నందు కుడా తప్పనిసరిగా ఉత్తీర్ణులై ఉండాలని వారు తెలిపారు. అభ్యర్థుల కుటుంబ వార్షిక ఆదాయం 3 లక్షలకు మించరాదని తెలిపారు. ప్రస్తుతం ఉద్యోగములో ఉన్నవారు, ఇతర కోర్సులు చేసేవారు, ఇంతకుమునుపు జిల్లా కేంద్రాలలో ప్రభుత్వము అందించిన కోచింగ్ తీసుకున్న వారు కోచింగ్ ప్రోగ్రాం కు అర్హులు కారని వారు తెలిపారు. పై అర్హతలు కలిగిన మహబూబ్ నగర్, నారాయణపేట జిల్లాలకు చెందిన ఎస్.సి. అభ్యర్థుల నుండి ఈ నెల 26 లోగా వెబ్ సైట్ http://tsstudy-circle.co.in నందు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి వి.పాండు, ఎస్.సి. స్టడీ సర్కిల్ డైరెక్టరు కాడం శ్రీనివాస్ లు ఈ ప్రకటన లోతెలిపారు. పూర్తి వివరాలకు వెబ్ సైటు నందు నోటిఫికేషన్ సందర్శించలని తెలిపారు.